


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## ఎవరెస్ట్ పర్వతంపై భారతీయుడి మృతి.



శనివారం 17 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 57 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# వానాకాలం సాగుపై సీఎం సమీక్ష..

**ఈసారి ముందుగానే రుతుపవణాలు**
**వ్యవసాయ శాఖ అధికారులకు**
**సీఎం పలు సూచనలు**
**నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే**
**వ్యాపారులపై ఉక్కుపాదం**

**హైదరాబాద్, మే 16 (అక్షరం న్యూస్)**

వానాకాలం పంటల సాగుకు సన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడేన్ని విత్తనాలు, ఎరువులు





అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## రూ.100 కోట్ల పన్ను

# ఎగవేత

లగ్జరీ కార్ల డీలర్ అరెస్టు
హైదరాబాద్‌లో బషారత్ అదుపులోకి
అహ్మదాబాద్‌కు తరలింపు
కార్లు కొనుగోలు చేసిన వారిలో నేతలు, ప్రముఖులు
పన్ను ఎగవేతతో సంబంధం ఉన్న వారిపైనా దర్యాప్తు



## గ్రూప్స్' పరీక్షలపై స్టే అడిగితే

# జరిమానా విధిస్తాం

పిటిషనర్లపై సుప్రీంకోర్టు ఆగ్రహం
తెలంగాణ ప్రభుత్వ వాదనతో ఏకీభావం
పిటిషన్ ఉపసంహరణకు అనుమతి

**న్యూఢిల్లీ, మే 16 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో గ్రూప్ 1, 2, 3 పరీక్షల మొత్తం ప్రక్రియపై స్టే ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తులపై శుక్రవారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గ్రూప్-1 నియామక ప్రక్రియను ఆపాలని, గ్రూప్ 2, 3 నోటిఫికేషన్లపై స్టే ఇవ్వాలని కోరుతూ 12 మంది పిటిషన్ వేశారు. వారిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా మందలించింది. ఉద్దేశ పూర్వకంగా నియామకాలను రద్దు చేయాలని కోర్టులను ఆశ్రయిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించింది. 370 పేజీల రిట్ పిటిషన్‌తో కుమ్మరి ప్రవీణసహా 12 మంది ఏప్రిల్ 30న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దివ్యాంగుల రిజర్వేషన్లు వర్టికల్ విధానంలో అమలు చేశారని, ఇది నిబంధనలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. ప్రత్యేకించి.. గ్రూప్ 1 నోటిఫికేషన్‌కు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన జీవో 29 రాజ్యాంగ బద్ధమా? కాదా?



# పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

త్రివేణి సంగమానికి రెండో రోజు 50 వేల మంది రాక..
డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క దంపతుల పుణ్యస్నానం
ఇతర రాష్ట్రాల నుంచీ భక్తుల హాజరు
బస్సుల సంఖ్య 300కు పెంపు
నేడు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం
పుష్కరాల్లో పాల్గొనడం అదృష్టం: భట్టి

**భూపాలపల్లి, మే 16 (అక్షరం న్యూస్):**

సరస్వతీ పుష్కరాలు వైభవంగా సాగుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం త్రివేణి సంగమానికి వస్తున్న భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పుష్కరాలు ప్రారంభమైన గురువారం 20 వేల మంది భక్తులు వచ్చినట్టు అంచనా వేయగా.. రెండో రోజైన శుక్రవారం 50 వేల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అంచనా వేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క దంపతులు కాళేశ్వరాన్ని సందర్శించారు. మంత్రి శ్రీధర్‌బాబు వారికి ఘన స్వాగతం పలకగా.. భట్టి దంపతులు తొలుత సరస్వతీ మాతను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం నదిలో పుణ్యస్నానం ఆచరించి సరస్వతీమాతకు చీర, సారె సమర్పించారు. అంతకుముందు



## భూభారతి తో భూ సమస్యలకు

# శాశ్వత పరిష్కారం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



## మూసీ హద్దుల నిర్ధారణపై

# హైడ్రా మేధోమధనం..



**నాలాల నెట్‌వర్కుపైనా నిపుణుల అభిప్రాయాల సేకరణ**

**హైదరాబాద్, మే 16 (అక్షరం న్యూస్)**

కాలుష్యం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం.. ఇలా కారణాలేమైనా అసాధారణమైన వర్షాలకు నగరం అతలాకుతలం అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వర్షాకాలం వరదముప్పు తప్పించడానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా మేధోమధనం చేసింది. "మూసీనది సరిహద్దు గుర్తింపు, ఓఆర్‌ఆర్ లోపల నాలా నెట్‌వర్కుతో పాటు వెడల్పుల నిర్ధారణ" అనే అంశంపై శుక్రవారం హైడ్రా సదస్సును నిర్వహించింది.

మూసీ సుందరీకరణ ప్రాజెక్టుతో ఎలాంటి సంబంధం హైడ్రాకు లేనప్పటికీ మూసీ ఆక్రమణలపై హైడ్రాకు అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో.. అస్సలు ఆ నది సరిహద్దుల నిర్ధారణ ఎలా చేపట్టాలనే విషయమై చర్చించింది. చెరువుల ఎఫ్‌టీఎల్‌ను గుర్తించిన విధంగానే మూసీ నది ఎంఎఫ్ ఎల్( మాగ్జిమమ్ ఫ్లడ్ లెవెల్)ను గుర్తించేందుకు గ్రామ, రెవెన్యూ రికార్డులను దృష్టిలో పెట్టుకుని సరిహద్దులు నిర్ధారించాలని కొంతమంది సూచించారు.

మూసీ పరివాహక ప్రాంతం హైడ్రాలజీ నివేధికలు, ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలు, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను కూడా పరిశీలించి.. మూసీ హద్దులను నిర్ధారించి నిర్మాణాలు జరగకుండా

# వానాకాలం సాగుపై సీఎం సమీక్ష..

సీఎం సలహాదారు వేం నరేందర్? రెడ్డి, ఎంపీ చామల కిరణ్? కుమార్?రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్..
నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సీఎం అధికారులను ఆదేశించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని, రాష్ట్ర సరిహద్దులు అన్ని చోట్ల టాస్కోర్స్ నిఘా ఉంచాలని చెప్పారు. రైతులను మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను సీఎం హెచ్చరించారు.

ఎవరెవరు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు, ఎక్కడ నిల్వలులున్నాయ.. ఎక్కడ నుంచి రవాణా అవుతున్నాయనే వివరాలన్నీ అధికారులకు సమాచారం ఉందని, ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలన్నారు.

విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు.

కాగా, ఇప్పటికే అన్ని జిల్లాల్లో సరిపడే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సీజన్లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని, రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు.

రైతులకు సీఎం భరోసా..
ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రైతులకు భరోసానిచ్చారు. ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలన్నారు.

అందుకు అనుకూలంగా సరైన అదనులో పంటలు వేసుకోవాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. ప్యాక్డ్ విత్తనాలు తప్ప లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తన పాకెట్లు కొనేటప్పుడు తప్పకుండా బిల్లును, పాకెట్ను పంట కాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నకిలీ కంపెనీలు, కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు ఆదేశించారు.

# రూ.100 కోట్ల పన్ను ఎగవేత

**హైదరాబాద్, మే 16 (అక్షరం న్యూస్)**

రూ.వంద కోట్ల పన్ను ఎగవేత కేసులో లగ్జరీ కార్ల డీలర్, గచ్చిబౌలిలోని కార్లాంజ్ షోరూం యజమాని బషారత్ అహ్మద్ ఖాన్ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు అరెస్టు చేశారు. అహ్మదాబాద్లో నమోదైన కేసు ఆధారంగా ఖాన్ను హైదరాబాద్లో అరెస్టు చేసి గుజరాత్లోని అహ్మదాబాద్ కోర్టులో శుక్రవారం హాజరుపరిచారు. అమెరికా, జపాన్లలో అత్యంత ఖరీదైన లగ్జరీ కార్లను కొనుగోలు చేసి దుబాయ్, శ్రీలంక మీదుగా భారత్కు ఖాన్ తరలించినట్టు అధికారులు గుర్తించారు. పన్నులు తప్పించుకోవడానికి అహ్మద్ ఈ మార్గాన్ని ఎంచుకున్నట్టు డీఆర్ఐ విచారణలో వెల్లడైంది. విదేశీ లగ్జరీ కార్ల అసలు ధరకన్నా కొన్ని సందర్భాల్లో 50 శాతం తక్కువకు నకిలీ ఇన్వాయిసలు సృష్టించారని, కస్టమ్స్ సుంకాన్ని ఎగవేసేందుకు అమెరికాలో కొన్న కారును శ్రీలంక ద్వారా భారత్కు తీసుకొచ్చేవారని అధికారులు తెలిపారు.

అహ్మద్తోపాటు అతని వ్యాపార భాగస్వాములు ఇలా దేశంలోకి వచ్చిన కార్లను అహ్మదాబాద్లోని ఫామ్హౌసలో దాచినట్టుగా పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు ఖాన్ వద్ద కార్లు కొనుగోలు చేశారని, వీటిలో కొన్ని కార్లను పూర్తిగా నగదు చెల్లించి కొన్నట్టుగా అనుమానిస్తున్నట్టు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అమెరికా, జపాన్లో కొన్న ఖరీదైన లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ కార్లను శ్రీలంకకు తరలించాక అక్కడ భారత్లో వాడేందుకు వీలుగా రైట్ హ్యాండ్ డ్రైవ్కు మార్చడమేకాకుండా దీనికి అనుగుణంగా పత్రాలు సృష్టించినట్టు చెప్పారు. దాదాపు 30 కార్లను ఈ విధంగా ఖాన్ తెప్పించారని, ఈ కార్లను కొన్న పలువురు పన్ను ఎగవేతలో భాగస్వాములైన క్రమంలో వారిపై దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# పుష్కరాలకు పోటెత్తిన భక్తులు



శ్రీ పీఠం వ్యవస్థాపకుడు స్వామి పరిపూర్ణానంద, జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా తదితరులు పుణ్యస్నానాలు ఆచరించారు. కాగా, ఈ పుష్కరాలకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలి వస్తున్నారు. శని, ఆదివారాల్లో భక్తుల రాక మరింత పెరుగుతుందని, సోమవారం రాజరాజేశ్వరస్వామికి ప్రీతికరమైన రోజు కావడంతో.. భక్తులు భారీగా తరలి వస్తారని అధికారులు చెబుతున్నారు.

కిటకిటలాడిన బస్సులు..

పుష్కరాలకు శుక్రవారం ఉదయం 6గంటల నుంచే భక్తుల రాక పెరగడంతో బస్సులన్నీ కిటకిటలాడాయి. నిన్నటివరకు 60 బస్సులను మాత్రమే నడిపిన అధికారులు శుక్రవారం ఆ సంఖ్యను 300కు పెంచారు. ఇవే కాకుండా 3వేలకు పైగా ప్రైవేటు వాహనాల్లోనూ భక్తులు వచ్చినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాత్కాలిక బస్టాండ్ నుంచి జ్ఞాన సరస్వతీ పుష్కరఘాట్ వరకు రోడ్లన్నీ భక్తులతో సందడిగా మారాయి. ఇటు కాళేశ్వరం ముక్తీశ్వర ఆలయంలోనూ భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. అయితే పదే పదే వీవీఐపీల బ్రేక్ దర్శనాల కోసం సాధారణ భక్తులను నిలిపివేయడంతో చాలామంది భక్తులు ఇబ్బందులు పడ్డారు. అసహనంతో దేవాదాయ శాఖ అధికారులతో, పోలీసులతో వాగ్వావాదానికి దిగారు. మరోవైపు భక్తుల రద్దీకి తగ్గట్టుగా దేవాదాయ శాఖ 40 వేలకు పైగా లడ్డూలు, పులిహోర ప్రసాదాలను భక్తులకు అందుబాటులోకి తెచ్చింది. శుక్రవారం ఉదయం నుంచి వాతావరణం కాస్త చల్లగా ఉన్నా.. మధ్యాహ్నం ఒక్కసారిగా భానుడు ప్రతాపం చూపడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు.

సరస్వతీ పుష్కరం మహా అద్భుతం: భట్టి

కాళేశ్వరం: సరస్వతీ పుష్కరాల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. మొదటిసారిగా కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలతో పాటు టెంట్ సిటీ ఏర్పాటు చేసి వేల మంది విడిది చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పుష్కర మహోత్సవాల్లో ప్రతీ రోజు ఒక పీఠాధిపతితో పాటు తామంతా వస్తున్నామని తెలిపారు. జీవితంలో చేసిన పొరపాట్లన్ని పుష్కర స్నానంతో పరిసమాప్తం అవుతాయన్నారు. పుష్కర కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబును అభినందించారు. అనంతరం టెంట్సిటీకి వెళ్లిన భట్టి.. శుక్రవారం రాత్రి అక్కడే బస చేయనున్నారు.



# భూభారతి తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

నిర్మల్ మే 15 (అక్షరం న్యూస్) :
భూభారతి చట్టం అమలుతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూభారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేసిన కుంటాల మండలంలోని మున్నూరు కాపు సంఘంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి.అనసూయ సీతక్క, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులకు అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ%ొ% ప్రజల భూ సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రజలకు రెవెన్యూ శాఖ సేవలు సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకువస్తామన్నారు. భూ భారతి చట్టం అమలుతో రెవెన్యూ అధికారులే స్వయంగా గ్రామాల్లోకి వచ్చి, గ్రామ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజల భూ సమస్యల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. వారి భూ సమస్యలకు సంబంధించి భూభారతి చట్టాన్ని అనుసరించి పరిష్కార మార్గాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు మాట్లాడారు.

కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా స్వీకరించిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించిన దరఖాస్తుదారులకు మంత్రులు అధికారుల చేతుల మీదుగా సంబంధిత పత్రాలను అందజేశారు. కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ గ్రామ ప్రజలకు పంపిణీ చేసిన భూములకు సంబంధించి యాజమాన్య హక్కు పత్రాలను అందజేశారు.

ఈకార్యక్రమంలో కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ముధోల్, ఖానాపూర్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, బైంసా, నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్స్' పరీక్షలపై స్టే అడిగితే జరిమానా విధిస్తాం

అనేది తేల్చాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో 33 ద్వారా ప్రభుత్వం తీసుకొచ్చిన ఉత్తర్వులు సరికాదని తెలిపారు. ఆ పిటిషన్ జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ జీ బాగ్చీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి, ఏవోఆర్ దేవినా సేఘల్, ఉదయ్ భాను, పిటిషనర్ల తరఫున రాణా ముఖర్జీ హాజరయ్యారు. గ్రూప్ -1 నియామక ప్రక్రియ చివరి దశలో ఉన్నదని, పరీక్ష ముగిసిందని, నియామక పత్రాలు మాత్రమే ఇవ్వాల్సి ఉందని నిరంజన్ రెడ్డి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. జీవో 29 రద్దు అంశంపై ఇప్పటికే సుప్రీంకోర్టులో విచారణ జరిగిందని తెలిపారు. కేవలం ఉద్దేశపూర్వకంగానే నియామక ప్రక్రియను అడ్డుకోవాలని చూస్తున్నారని వాదించారు. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. పిటిషనర్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషన్ ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేయగా, ధర్మాసనం అనుమతించింది.

### మూసీ హద్దుల నిర్ధారణపై

# హైడ్రా మేధోమథనం..

చూడాలని పలువురు హైడ్రాకు సూచించారు. నగరంలో 1908, 1954, 2000, 2008 సంవత్సరాలలో కురిసిన భారీ వర్షాలు.. అప్పటి పరిణామాలను చర్చించి మూసీ నదీ పరీవాహకంలో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.

నాలాల్లో ఆటంకాలు లేకుండా..
నగరంలో నాలాలు కుంచించుకుపోకుండా చూడాలని పలువురు సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 940 ప్రాంతాల్లో కల్వర్టులున్నాయని.. అక్కడ చెత్త పేరుకుపోవడంతో వర్షపు నీరు సాధారణంగా వెళ్లడంలేదని పేర్కొన్నారు. పలు చోట్ల నాలాల లింకు కట్ అయ్యిందని.. దానిని పునరుద్ధరించాలన్నారు.

కొన్ని చోట్ల కుంచించుకుపోయాయని.. అక్కడ నిర్మాణాలకు ఎలాంటి ముప్పు లేకుండానే కుదిరితే విస్తరణ లేదంటే మళ్లింపు చేయాలని పలువురు సూచించారు. నగర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినప్పుడు రహదారుల వెడల్పు విషయంలో ఎలాంటి ఆలోచన చేస్తున్నామో నాలాల నిర్మాణంలో కూడా అదే పాటించాలని పలువురు పేర్కొన్నారు.

నాలాల తీరుతెన్నులపై సమగ్ర సర్వే చేసి సరైన ప్రణాళికలు సూచించాలని పలువురు పేర్కొన్నారు. రెవెన్యూ, సర్వేఆఫ్ ఇండియా, ఇరిగేషన్, హైడ్రాలజీ, ఎస్ ఎన్డీపీ, ఎన్ ఆర్ ఎస్సీ, జీహెచ్ ఎంసీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పరేషన్తో పాటు.. అర్బన్ డెవలప్మెంట్లో భాగస్వామ్యం అవుతున్న పలు సంస్థలకు చెందిన నిపుణులు ఇందులో పాల్గన్నారు.

## ఎవరెస్ట్ పర్వతంపై భారతీయుడి మృతి.

ఎవరెస్ట్ పర్వతారోహణకు వెళ్లిన భారతీయుడు సుబ్రతా ఘోష్ (40) గురువారం మృతిచెందారు. శిఖరాగ్రానికి చేరుకున్న ఘోష్ ఆ తర్వాత కిందకి వచ్చే క్రమంలో హిల్లరీ స్టెప్కు దిగువన కన్నుమూసినట్టు తెలుస్తోంది. "ఆయన మరింత కిందకు దిగేందుకు నిరాకరించాడు" అని నేపాల్లోని స్నోయి హొరైజన్ ట్రెక్ కంపెనీకి చెందిన బోధ్రాజ్ భండారి పేర్కొన్నారు. సుబ్రతా మృతికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. మృతదేహాన్ని పర్వతం దిగువన ఉన్న బేస్ క్యాంప్నకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని భండారీ తెలిపారు. పోస్ట్ మార్టం తర్వాతే మృతికి గల కారణాలు తెలుస్తాయని అన్నారు. ఇక ఈ సీజన్లో మరణాలు సంభవించడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు.

ఎవరెస్ట్ పర్వతం శిఖరాగ్రానికి దిగువన 8 వేల మీటర్ల ఎత్తులో ఉన్న పర్వత ప్రాంతాన్ని హిల్లరీ స్టెప్ అని పిలుస్తారు. ఇంత ఎత్తున గాల్లో ఆక్సిజన్ చాలా స్వల్పంగా ఉంటుంది. దీంతో.. ఈ ప్రాంతాన్ని డెత్ జోన్గా పిలుస్తారు. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని దాటి శిఖరాగ్రానికి చేరుకోవడం కష్టంగా ఉండేదని అక్కడి వారు చెబుతుంటారు. 2015 నాటి భూకంపం తర్వాత హిల్లరీ స్టెప్ స్వరూపం కొద్దిగా మారడంతో పర్వతారోహణ కాస్తంత సులభతరం అయ్యిందట.

ఇక మరో ఘటనలో ఫిలిప్పీన్స్కు చెందిన ఫిలిప్ శాంటియాగో సైతం పర్వతారోహణలో ఉండగా బుధవారం కన్నుమూశారని అక్కడి పర్యాటక శాఖ అధికారి ఒకరు తెలిపారు. పర్వతంపై నాలుగో క్యాంప్ వద్దకు చేరుకునే సరికే అతడు బాగా అలిసిపోయాడు. అక్కడ విశ్రాంతి తీసుకునే క్రమంలోనే కన్నుమూశాడు.

తాజా పర్వతారోహణ సీజన్ మే నెలలో ముగియనుంది. ఈ సీజన్లో మొత్తం 459 మందికి ఎవరెస్ట్ ఎక్కేందుకు నేపాల్ ప్రభుత్వం అనుమతించింది. ఈ వారంలో సుమారు 100 మంది పర్వతారోహకులు తమ గైడ్ల సాయంతో పర్వతారోహణను విజయవంతంగా ముగించారు. ఇక గత వందేళ్లలో 345 మంది పర్వతారోహకులు ఎవరెస్ట్ పర్వతంపై కఠిన వాతావరణ పరిస్థితులు తట్టుకోలేక కన్నుమూశారు.

## 600కు పైగా పాక్ డ్రోన్లను కూల్చేసిన భారత్..

న్యూఢిల్లీ: పహల్గాంలో ఏప్రిల్ 22న 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అమానుషంగా కాల్చిచంపడంతో అంతే వేగంగా ప్రతిగా భారత సాయుధ బలగాలు 'ఆపరేషన్ సిందూర్' (%ూజూవతీ్ఖఅశీఅ ూఱఅఅశీశీతీ%)తో పాక్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడులు జరిపింది. తొమ్మిది చోట్ల ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసి, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీంతో పాక్ లెక్కకు మిక్కిలిగా డ్రోన్లతో భారత మిలిటరీ స్థావరాలపై దాడులకు తెగబడింది. అయితే భారత్ ఈ దాడులను ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్తో సమర్థవంతంగా ఎదుర్కొని, పాక్ డ్రోన్లను ఎక్కడికక్కడే గాలిలోనే కూల్చేసింది. ఆర్మీ సమన్వయంతో భారతీయ వాయుసేన 600కు పైగా పాక్ డ్రోన్లను కూల్చేసింది.
పాక్ డ్రోన్లను కూల్చివేయడానికి 1,000 గన్ సిస్టమ్లు, సుమారు 750 షార్ట్ అండ్ మీడియం రేంజ్ క్షిపణులను మోహరించినట్టు డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. సరిహద్దుల్లో దాడులను ఊహించిన ఇండియన్ మిలిటరీ ముందస్తుగా జాయింట్ ఎయిర్ డిఫెన్స్ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇక్కడ్నుంచే డ్రోన్ దాడులను తిప్పికొట్టడం, కీలకమైన వ్యూహాత్మక ఎస్సెట్స్ను పరిరక్షించుకోవడం జరిగింది.

వ్యూహాత్మకంగా వ్యవహరించిన భారత్..
భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరించి పాక్ బలగాలను బోల్తా కొట్టించింది. కంబాట్ డ్రోన్లను పోలిన డమ్మీ ఎయిర్క్రాఫ్టలను మిలటరీ మోహరించింది. దీంతో భారత్ ఫైటర్ జెట్లు తమ గగనతలంలోకి అడుగుపెట్టినట్టు అనుమానించిన పాకిస్థాన్ తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్లను యాక్టివేట్ చేసింది. దీంతో కీలకమైన మిలిటరీ ఎస్సెట్స్ లొకేషన్లను పాక్ బయటపెట్టినట్టయింది. వెంటనే ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా బ్రహ్మోస్ క్షిపణులతో పాకిస్థాన్ కీలక ఎయిర్బేస్లపై భారత్ విరుచుకుపడింది. దీంతో ఆయోమయంలో చిక్కిన పాక్ బలగాలు భారత్ దాడులను తిప్పికొట్టలేక తోకముడిచాయి.

11 ఎయిర్ బేస్లు ధ్వంసం..
ఈ ఆపరేషన్లో పాక్కు చెందిన 11 ఎయిర్బేస్లు బాగా దెబ్బతినట్టు భారత అధికారుల సమాచారం. అత్యంత వ్యూహాత్మకమైన భొలారి ఎయిర్బేస్లోని కీలక ఏడబ్ల్యుఏసీఎస్ సిస్టమ్ను భారత్ ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మాజీ ఎయిర్ మార్షల్ ఒకరు వెల్లడించారు. కాగా, భారత్ బలగాలు జరిపిన దాడి ట్రయిల్ మాత్రమేనని, సమయం వచ్చినప్పుడు పూర్తి సినిమా చూపిస్తామని రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్.. గుజరాత్లోని భుజ్ ఎయిర్ బేస్ను శుక్రవారం నాడు సందర్శించిన సందర్భంగా పాక్ను హెచ్చరించారు.



# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం నిభందనలు సడలించాలి..

## రాజకీయ వివక్ష లేకుండా అర్హులు అందరికీ ఇళ్ళు మంజూరు చేయాలి ..
## రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు బాలాజీ

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 16 /వైరా (అక్షరంన్యూస్ )

ఏన్కూరు :– రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం నిభందనలు సడలించాలి అని, రాజకీయ వివక్ష లేకుండా అర్హులు అందరికీ ఇళ్ళు మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం ఏన్కూరు ప్రజా సంఘాల కార్యాలయం లో గుండా సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగినప్రజా సంఘాల సమావేశంలో రాంబాబు, బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో 400 నుంచి 600 చదరపు అడుగులు 60 గంజాల స్థలం విస్తీర్ణంలో ఇళ్లు నిర్మాణం చేయాలనే నిభందనలు సడలించి 800 అడుగులు,75 గజాల స్థలం విస్తీర్ణం లో నిర్మాణం కు అవకాశం ఇవ్వాలని కోరారు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు లో రాజకీయ వివక్ష లేకుండా అర్హులు అందరికీ మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అకాల వర్షాలు కురిసి రైతులు అగచాట్లు వర్ణనాతీతం అన్నారు, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు, రైతు భరోసా, రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకలు పెంపకం దారులు సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతి బోయిన నాగేశ్వరరావు, మహిళా రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బొంతు సమత,రైతు సంఘం



మండల అధ్యక్షులు తమ్మినేని వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్,సిఐటియు జిల్లా నాయకులు బుచ్చాల వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు నందూరి శ్రీనివాసరావు ,కంట్రాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రావుల రమేష్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, తిమ్మాపూర్ మే16 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం వారి నివాసంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ తాజా మాజీ ఉప సర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ రావుల రమేష్ ను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి పుట్టినరోజు తెలిపారు.రానున్న రోజుల్లో పార్టీలో మరిన్ని ఉన్నతమైన పదవులు అదిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకెళ్ళాలని పర్శరాములు గౌడ్ ఆకాంక్షించారు.

# పందిళ్ళపల్లి మత్స్య సహకార సొసైటీ అక్రమాలను అరికట్టాలి..

## సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీని రద్దు చేయాలి...
## కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న మత్స్య శాఖ ఏడి
## -విలేకరుల సమావేశంలో బాధితులు ..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో గత 12 ఏండ్లుగా జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, వారసత్వ సభ్యత్వం పేరుతో వసూళ్లకు పాల్పడిన సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీని రద్దు చేయాలని బాధితులు సింగారపు వీరమల్లు, సింగారపు వీరభద్రం, లింగం సైదులు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో సుమారు 149 మంది సభ్యులు ఉన్నారన్నారు. సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా లింగబోయిన వెంకటేశ్వర్లు(బుజ్జి), షేక్ సైజాని, 9 మంది సభ్యులు ఉన్నారన్నారు. సొసైటీ 149 మంది సభ్యులలో సుమారు 48 మంది తండ్రులు చనిపోతే వారసత్వంగా వారి కొడుకులకు సభ్యత్వం పేరుతో రూ. 6వేల నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేసి సభ్యత్వం ఇవ్వకుండా మత్స్య శాఖ ఏడికి ఇతరులకు ఇచ్చామని 12 ఏళ్లుగా కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై మత్స్య శాఖ ఏడికి మూడుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. గ్రీవెన్స్ లో కలెక్టర్కు ఫిర్యాదు చేశామని, కలెక్టర్ ఆదేశాలు కూడా మత్స్యశాఖ ఏడి బేఖాతర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వ సభ్యత్వం పేరుతో నాలుగైదు లక్షలు, అదేవిధంగా కొత్త సభ్యుల పేరుతో 50 మంది దగ్గర రూ.50 వేల




రూపాయలను పందిళ్ళపల్లి మత్స్య శాఖ సహకార సొసైటీ, మత్స్యశాఖ ఏడి సహకారంతోనే ఈ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో అక్రమాలకు పాల్పడిన ఏడి సస్పెండ్ అయిన అధికారులకు బుద్ధి రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు ట్రై సైకిల్ అందజేత..








**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కొమ్మిశెట్టి శ్రీధర్ పుష్పావతి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు దివ్యాంగురాలికి ట్రై సైకిల్ విద్యార్థినికి సైకిల్ ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ విచ్చేసి మాట్లాడుతూ పేదలను నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడంలో స్వచ్ఛంద సేవలు ముందుకు రావాలని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాలుగా ఎంతోమంది పేదలను ఆదుకున్న చరిత్ర లయన్స్ క్లబ్ కుందని అన్నారు. పేదలను ఆదుకున్నప్పుడే మానవ జీవితం సార్థకం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు అనంతరం కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి దంపతులు లయన్స్ క్లబ్ సభ్యుల మధ్య కేక్ కటింగ్ చేశారు అనంతరం

క్లబ్ ఆధ్వర్యంలో ఇరువురి దంపతులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం క్లబ్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జివిస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు ఏడు నూతల బుచ్చి రామారావు క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు గద్దె నీరజ మిట్టపల్లి సత్యంబాబు కొల్లా రాంబాబు తాటికొండ రాము గజానన కమిటీ అధ్యక్షులు ఊరుకొండ శ్రీనివాసరావు ముళ్ళపాటి రంగారావు విలిసెట్టి నరసింహారావు నాళ్ళ గంగాధరరావు గోపిశెట్టి నరసింహారావు కుటుంబ సభ్యులు కాటేపల్లి ఉపేందర్ రావ్ విజయ వసంత తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన..వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16 /వైరా (అక్షరంన్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఇంత లోటు బడ్జెట్ లో ఉన్న ప్రజా సంక్షేమ ఎక్కడ కుంటు పడకూడదని ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను కచ్చితంగా వారికి అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేది చర్యలు తీసుకొని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించటమే కాకుండా ఏదైతే హామీ ఇచ్చిందో హామీ ప్రకారం నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ వారి కుటుంబంలో వివాహంలో హార్దిక నిబంధన ఉండకూడదని ఆడకూతురి వివాహానికి ఎటువంటి ఇద్దబంది లేకుండా ఆర్థిక సహాయం కింద ఈ ఆర్థిక సహాయానికి ప్రభుత్వం అందించడం జరిగింది ఈ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి నాయకత్వం మీరంతా ఆశీర్వదించాలని మీ అందరిని కోరుకుంటున్నాను ఈ ఆర్థిక సహాయాన్ని మీ ఆర్థిక వ్యక్తులు బాటుకు ఎంతగానో దోహదపడుతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ ఆడ కూతురు వివాహ కానుక రాష్ట్ర ప్రభుత్వ అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కొన్ని ఆడారు అదే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులు ఉద్దేశించి ఈనాడు ఎందరో వైద్య నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారా వారు ఆర్థిక అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి ఎంతో కొంత వారు వైద్య చికిత్సల కొరకు సహాయం అందం వాళ్ళనే సదుద్దేశంతో ఈరోజు వారికి సీఎం సహాయ నిధి కింద రోగులకు హాస్పటల్ వైద్య ఖర్చుల నిమిత్తం అందించడం జరుగుతుంది ఇది రాష్ట్ర ప్రభుత్వం అందించటం చాలా మంచి ఆలోచనని వారి ఆరోగ్య అవసరాలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందని ఇలా వైద్యానికి ఆర్థిక సాయం చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేయడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కొనియాడారు...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, మచ్చ బుజ్జి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, చింతనిప్పు మాధవరావు, ధర్నా రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, శీలం నాగిరెడ్డి, షేక్ సైదా, తుమ్మల సత్యం, శ్రీరామునెని తిరుపతిరావు, నర్వనేని అశోక్, కట్ల సంతోష్, కోలికొండ వీరభద్రం, జవ్వాజి నాగరాజు, మోరంపూడి మధు, నాగనబోయిన కృష్ణ, పఠాన్ జాన్, తడికమళ్ళ నాగేశ్వరాలు, కొరివి కాటమరాజు, వీరయ్య, తాసిల్దార్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు....

# గుండె జబ్బుతో బాధపడుతున్న బాలునికి లయన్స్ హార్ట్ అండ్ ఐ ట్రస్ట్ ద్వారా రూ 30000 లు చెక్కు అందజేత..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 16/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా మండలం ఖానాపురం గ్రామానికి చెందిన చిన్నంగులూరి వెంకటేశ్వరి కొడుకు మురళి కొంతకాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడు గ్రామానికి చెందిన లయన్ షేక్ లాల అహ్మద్ చొరవతోఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్స్ హార్ట్ అండ్ ఐ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కాప మురళీకృష్ణ లయన్స్ హార్ట్ ట్రస్టు హైదరాబాద్ వారిని సంప్రదించి ట్రస్ట్ నుండి రూ 30000 వేల రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు గురువారం జరిగినకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ చెక్కును అందజేశారు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చిరామారావు చెరుకూరి శ్రీనివాసరావు షేక్ లాల్ అహ్మద్ మిట్టపల్లి నాగేశ్వరరావు( గోల్డ్) తదితరులు పాల్గొన్నారు.



# ఏసిపి మాతృమూర్తి దశదిన కార్యక్రమాల్లో పాల్గొన్న... మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్)**

మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామానికి చెందిన బానోత్ రాజు నాయక్ – రాణి ల కూతురు సరిత – భోగేశ్వర రావు ( శివకుమార్ ) ల వివాహ కార్యక్రమానికి సంబంధించి జరిగిన ప్రధానం కార్యక్రమంలో పాల్గొని తదనంతరం పండితాపురం గ్రామానికి చెందిన ఏసిపి బానోత్ నందిరాం ( ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఏసీపీగా పనిచేయుచున్నారు ) మాతృమూర్తి బానోతు చిట్యాలి (90) ఇటీవల వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించడం వలన ఈ రోజు జరిగిన దశదిన కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏసీపీతోపాటు వారి సోదరులైన బానోత్ శ్రీను బానోతు రాములు, బానోత్ లచ్చిరాం కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జున్, ధరావత్ పాండ్యా, బానోతు భీముడు, శీలం పుల్లయ్య పాటిబండ్ల ప్రసాదు భూక్యా నాగేంద్రబాబు, బానోతు వీరనాగులు బానోతు ముత్తయ్య, బానోతు శ్రీను, బానోతు వీరన్న డేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, గుగులోత్ రవి, ఉబ్బని సత్యం, ధాన్య, నాగార్జున, లకావత్ రాములు, బిక్షం,లాకావుత్ నరేష్ లాకావత నెహ్రూ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# 48 గంటలలో రైతుల ఖాతాలకు డబ్బులు జమ







### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం మే 16 (అక్షరం న్యూస్)**

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పారదర్శకంగా నిర్వహించి 48 గంటలలో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలసి వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం సేకరణ సాఫీగా చేపట్టాలన్నారు. అకాల వర్షాలు కురుస్తునందున ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాలలో లోడింగ్ చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఇందుకు జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవంతరాలకు తాగులేకుండా సాఫీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలో ఇప్పటికే 34 వేల 300 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాలకు ఎప్పటికప్పుడు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. దాన్యం ఎంత వచ్చినా ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రానున్న పది రోజుల్లో జిల్లాలో మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రణాళిక లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అందరు మిల్లర్లు తోపాటు ఇతర జిల్లాలోని మిల్లర్లతో కూడా సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, విద్యచందన, పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ త్రినాధ్ బాబు, వ్యవసాయ శాఖ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ అధికారులకి, సిబ్బందికి యోగా తరగతులు






**భద్రాద్రి కొత్తగూడెం మే 16 (అక్షరం న్యూస్)**

హేమచంద్రాపురం లో గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బందికి యోగా తరగతులను ఏర్పాటు చేశారు. ఈ తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్ లో పనిచేస్తున్న పోలీసు అధికారులు సిబ్బంది, ఆర్మడ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు, మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే శుక్రవారం యోగా తరగతులను ఏర్పాటు చేశారు. యోగా, ధ్యానం వంటిని అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొనవచ్చని కొత్తగూడెం డిఎస్పీ అన్నారు. కావున పోలీసు అధికారులు సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు లాల్ బాబు, సిబ్బంది హాజరయ్యారు.

# స్పాట్ కౌన్సిలింగ్ విజయవంతం





### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం మే 16 (అక్షరం న్యూస్)**

2025–26 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో గల గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలలో బాలికల ప్రవేశము కొరకు గురుకుల జూనియర్ కళాశాల, భద్రాచలంలో నిర్వహించిన స్పాట్ కౌన్సిలింగ్ విజయవంతంగా ముగిసిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని గురుకుల జూనియర్ కళాశాలలో బాలికలకు నిర్వహించిన ఇంటర్మీడియట్ బాలికల సీట్ల భర్తీ కౌన్సిలింగ్ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి బాలికలు ఈ స్పాట్ కౌన్సిలింగ్ లో వివిధ కోర్సులకు దరఖాస్తులు చేసుకోగా వారిని కౌన్సిలింగ్ మరియు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి మెరిట్ ప్రకారము విద్యార్థినిలు కోరుకున్న కళాశాలలకు భర్తీ చేయడం జరిగిందని, మొత్తం 737 సీట్లకు గాను 737 సీట్లు 100% తో భర్తీ చేయబడ్డాయని ఆయన అన్నారు.

ఈ స్పాట్ కౌన్సిలింగ్ లో బి. అరుణకుమారి, ప్రాంతీయ సమన్వయ అధికారిణి, ఖమ్మం రిజియన్ ఆధ్వర్యంలో ఎ. పద్మావతి, ప్రిన్సిపాల్, టిజిటిడబ్ల్యూఆర్ఐసి–సిఓఈ (జి), భద్రాచలం, ఎన్.చైతన్య, ప్రిన్సిపాల్, టిజిటిడబ్ల్యూయూఆర్ఐసి (జి), అన్నపురెడ్డి పల్లి కమిటీ సభ్యులతో

పాటు వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ నాగేంద్రమ్మ, కొత్తగూడెం, వి.రాణి, మణుగూరు, కె.మాధవి, టి. సంధ్యరాణి, సూదిమళ్ళ, మాధవిలత, వైరా, కె. పుల్లమ్మ, అంకంపాలెం గురుకులం కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర కార్మిక సంఘాల వేదిక దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జూలై 9కి వాయిదా జేఏసీ

**భద్రాద్రి కొత్తగూడెం మే 16 (అక్షరం న్యూస్)**

కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగాల సమాఖ్యలు, సంఘాల సంయుక్త వేదిక మే 15, 2025న న్యూఢిల్లీలో సమావేశమై మే 20 సమ్మె వాయిదా నిర్ణయం తీసుకున్నారని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లిఖార్జున్ రావు, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, టిబిజికేఎస్ బ్రాంచి కార్యదర్శి గడప రాజయ్య పేర్కొన్నారు. శుక్రవారం పీవీకే గనిలో నిర్వహించిన ఫిట్ మీటింగ్ లో జేఏసీ నాయకులు మాట్లాడుతూ పహల్గామ్‌లో 26 మంది అమాయకులను బలిగొన్న దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను మరియు భారత సాయుధ దళాల పోరాట సమ్మె చర్యలను కార్మిక సంఘాల నేతలు గమనించారని అన్నారు. పహల్గామ్‌లో అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రవాద దాడిని ఉమ్మడి వేదిక తీవ్రంగా ఖండించారు. దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితిని సముచితంగా పరిశీలించిన తర్వాత, దేశంలోని బాధ్యతాయుతమైన దేశభక్తి పౌరులలో అంతర్భాగంగా ఉమ్మడి వేదిక, కార్మిక కోడ్‌ల అమలు కార్మికులు, రైతులు మరియు సాధారణంగా ప్రజల ఇతర చట్టబద్ధమైన డిమాండ్లకు వ్యతిరేకంగా జూలై 9, 2025 వరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వాయిదా వేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు గట్టయ్య, హుమాయూన్, ఎస్. నాగేశ్వరరావు, బూటక రాజేశ్వరావు , చిలకరాజయ్య, సకినాల సమ్మయ్య, గడల నరసింహారావు, హరీష్, కూసన వీరభద్రం, బోరింగ్ శంకర్, వల్లాల సాంబమూర్తి , కృష్ణ, రామస్వామి, సీతారాం, బాలు, రాంమోహన్, వీరన్న, సుమన్, రమాకాంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## నేడు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన..

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్)**

:పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శనివారం పర్యటిస్తారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు హాజరవుతారు. తొలుత ఉదయం 11:10 గంటలకు కొత్తగూడెంలోని కలెక్టరేట్ ప్రాంగణానికి హెలికాప్టర్ లో చేరుకుంటారు. ఉదయం 11:15 గంటల నుంచి 11:45 గంటల వరకు..వివిధ ప్రాంతాల్లో చేపట్టనున్న సబ్ స్టేషన్ల నిర్మాణానికి కలెక్టరేట్ ప్రాంగణంలో శంకుస్థాపనలు చేస్తారు. అందులో ఐడీవోసీ లో రూ. 1.96కోట్లతో 33/11 కేవీ సబ్ స్టేషన్, రూ. 3.13 కోట్లతో శ్రీనివాస కాలనీలో, రూ. 2.63 కోట్లతో పాండురంగాపురం గ్రామాలకు సంబంధించి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు శ్రీకారం చుడతారు. మధ్యాహ్నం పాల్వంచ మండలంలో రాజాపురం – ఉలవనూరు గ్రామాల మధ్య కిన్నెరసాని నదిపై రూ. 9.70 కోట్లతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభిస్తారు. ఆ తర్వాత..రూ. 4 కోట్ల నిధులతో పీడబ్ల్యూడీ రోడ్ నుంచి సోములగూడెం మార్గంలో చేపడుతున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 03 గంటలకు ఐడీవోసీలోని హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ లో హైదరాబాద్ కు బయలుదేరుతారు.

## డాక్టర్ గండు హరి కిషోర్ కి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఆర్. అరుణ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16/ వైరా ( అక్షరంన్యూస్)**

ప్రముఖ ఆస్ట్రాలజిస్ట్, న్యూమరాలజిస్ట్,పామిస్ట్, బి.సి సంఘం విద్యార్థి విభాగ%శీ జాతీయ అధ్యక్షులు డాక్టర్. గండు హరి కిషోర్ గౌడ్ ని ఖమ్మం జిల్లా వైరాలో ఆయన నివాసంలో బిజెపి . ఎంపీ.. ఆర్ కృష్ణయ్య తనయుడు డాక్టర్.అరుణ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఉపాధ్యాయులు పోక్సో చట్టం, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తతో ఉండాలి

### డీఎస్పీ అబ్దుల్ రెహమాన్




**భద్రాద్రి కొత్తగూడెం మే 16 (అక్షరం న్యూస్)**

జిల్లా విద్యా శిక్షణా కేంద్రం కొత్తగూడెంలో జరుగుతున్న ఆంగ్ల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా పోక్సో చట్టం, బాలికల అక్రమ రవాణా సైబర్ నేరాల పట్ల ఉపాధ్యాయులందరికీ డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం నేరం చేయడమే కాకుండా, నేరాన్ని దాచిపెట్టడం కూడా నేరంగా పరిగణించబడుతుందని తెలియజేశారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చిన దగ్గర నుండి పాఠశాల నుండి వెళ్లే వరకు కూడా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని, తెలియని కాల్స్ కు సమాధానం ఇవ్వడం వల్ల మన అకౌంట్ హ్యాక్ అయి అందులో ఉన్న సొమ్ము మొత్తం చోరీకి గురవుతుందని , అందుకే అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ కానీ వీడియో కాల్స్ కానీ సమాధానం ఇవ్వవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, వన్ టౌన్ సిఐ కరుణాకర్ , ఎస్ఐ విజయ, రిసోర్స్ పర్సన్లు సైదులు, మీరా హుస్సేన్, మురళి హరిబాబు లు పాల్గొన్నారు.

## నేడు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎమ్మెల్యే కూనంనేని పర్యటన

**పాల్వంచ మే 16 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శనివారం పర్యటిస్తారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు హాజరవుతారు అని శుక్రవారం జెన్కో గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తొలుత ఉదయం 11:10 గంటలకు కొత్తగూడెంలోని కలెక్టరేట్ ప్రాంగణానికి హెలికాప్టర్ లో చేరుకుంటారు. ఉదయం 11:15 గంటల నుంచి 11:45 గంటల వరకు..వివిధ ప్రాంతాల్లో చేపట్టనున్న సబ్ స్టేషన్ల నిర్మాణానికి కలెక్టరేట్ ప్రాంగణంలో శంకుస్థాపనలు చేస్తారు. అందులో ఐడీవోసీ లో రూ. 1.96కోట్లతో 33/11 కేవీ సబ్ స్టేషన్, రూ. 3.13 కోట్లతో శ్రీనివాస కాలనీలో, రూ. 2.63 కోట్లతో పాండురంగాపురం గ్రామాలకు సంబంధించి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు శ్రీకారం చుడతారు. మధ్యాహ్నం పాల్వంచ మండలంలో రాజాపురం – ఉలవనూరు గ్రామాల మధ్య కిన్నెరసాని నదిపై రూ. 9.70 కోట్లతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభిస్తారు. ఆ తర్వాత..రూ. 4 కోట్ల నిధులతో పీడబ్ల్యూడీ రోడ్ నుంచి సోములగూడెం మార్గంలో చేపడుతున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 03 గంటలకు ఐడీవోసీలోని హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ లో హైదరాబాద్ కు బయలుదేరుతారు అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, జెన్కో అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### ... జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి.వినోద్ కుమార్

**పెద్దపల్లి, ప్రతినిధి మే- 16 అక్షరం న్యూస్**

2025-26 విద్యా సంవత్సరమునకు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ వారిచే అత్యుత్తమ జూనియర్ కళాశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 మార్చిలో 10వ తరగతి పరీక్షలలో 7.0 జిపిఏ/400 మార్కుల కంటే ఎక్కువ మార్కులు వచ్చిన ఎస్సీ,ఎస్టీ, బి.సి,ఇ.బి.సి, మైనార్టీ, డిజేబుల్డ్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు %www.telanganaepass.cgg.gov.in% లో మే 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ, ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వవసతి గృహాలు, కెజిబివి పాఠశాలలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, నవోదయ, ఆదర్శ పాఠశాలలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కేంద్రీయ విద్యాలయాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు అని, అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా గడిచిన ఏడు సంవత్సరముల స్టడీ సర్టిఫికెట్స్, మీ సేవా నుండి పొందిన కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, 10వ తరగతి మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డులను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకము నందు ఉత్తీర్ణులైన విద్యార్థులు సిబియస్ఇ ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని, వారి ఎస్.ఎస్.సి., ఇతర వివరాలను కార్యాలయం పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం లోని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు సంప్రదించి ఆన్లైన్లో(ఈ-పాస్ వెబ్సైట్) వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## అర్జీ.1 ఏరియాలో "మెగా జాబ్ మేళా" ఘనంగా నిర్వహించాలి..

### - అధికారులతో సమీక్షించిన ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని , పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు సింగరేణి సి%డ%ఎం.డి శ్రీ ఎన్. బలరాం సూచనల మేరకు తేది.18.05.2025, ఆదివారం రోజున "మెగా జాబ్ మేళా" కార్యక్రమం జవహర్ లాల్ నెహ్రు స్టేడియం నందు పెద్ద ఎత్తున నిర్వహించుటకు సంబందించి ఏర్పాట్లు గురించి ఆర్జీ. 1 జిఎం శ్రీ డి. లలిత్ కుమార్ అధ్యక్షతన సమావేశ హాలు నందు ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం తెలియజేస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తలపెట్టిన "మెగా జాబ్ మేళా" కార్యక్రమానికి తేది.18.05.2025, ఆదివారం రోజున జవహర్ లాల్ నెహ్రు స్టేడియం నందు నిర్వహించుటకు సంబందించిన పనుల గురించి, చేపట్టవలసిన ప్రణాళికల గురించి అధికారులతో సమీక్షా నిర్వహిచడం జరిగింది. ఇట్టి "జాబ్ మేళా" కు సంబందించి హైదరాబాదుకు చెందిన 80 నుండి 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబందించి కంపెనీల యొక్క ప్రతినిధులు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఇట్టి "మెగా జాబ్ మేళా" నిర్వహణకు సంబందించిన అన్ని రకాల వసతులు, ఏర్పాట్లను పకడ్బందింగా నిర్వహించాలని ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా సజావుగా జరుగు విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేసారు.ఈ కార్యక్రమంలో జిఎం క్వాలిటి భైధ్య, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్ రావు, చిలక శ్రీనివాస్, ఆంజనేయులు, కర్ణ, ఆంజనేయ ప్రసాద్, జితేందర్ సింగ్, వరప్రసాద్, రవీందర్ రెడ్డి, డెనిల్ కుమార్, వీరారెడ్డి, శ్రావణ్ కుమార్, హనుమంత రావు, అశోక్ రావు, శ్రీహర్ష ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రామగుండం సి.పి అంబర్ కిషోర్ ని కలిసిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనర్ గా నూతనంగా విచ్చేసిన సీపీ అంబర్ కిషోర్ ని శుక్రవారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కలిశారు. ఆయనకు పుష్పగుచ్చం అందించారు. రామగుండంలో శాంతి భద్రత ల అంశంపై చర్చించారు. ప్రజలకు స్వేచ్ఛ భయం లేకుండా పోలీసులు పని చేయాలని ఆయన సూచించారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి -తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి

### హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు

### ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

**పెద్దపల్లి, ప్రతినిధి మే 16 అక్షరం న్యూస్**



యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారులి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తిప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గని బ్యాగ్, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. లితడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,లి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిపౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడిగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు.?

రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

### .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది

### పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి మే 16 అక్షరం న్యూస్**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ రామగుండం -తెలంగాణలో స్వచ్ఛత పక్షోత్సవాలు ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అధికారికంగా స్వచ్ఛత పఖ్వాడాను ప్రారంభించింది. ఇది పరిశుభ్రత మరియు స్థిరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి అంకితమైన పక్షం రోజుల పాటు జరిగే ప్రచారానికి నాంది పలికింది. 2025 మే 16 నుండి 31 వరకు జరగనున్న ఈ కార్యక్రమం కొనసాగిస్తారు. ఈ కార్యక్రమాన్ని టౌన్షిప్ లోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు అధికారుల కుటుంబాలతో ప్రతిజ్ఞ చేయించారు.పాల్గొన్న వారందరూ హిందీ మరియు ఆంగ్లంలో స్వచ్ఛత ప్రతిజ్ఞను స్వీకరించారు. పరిశుభ్రత మరియు పరిశుభ్రత పట్ల తమ అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. ప్రతిజ్ఞ తర్వాత, ప్రతి ఒక్కరూ చీపుర్లతో పరిసరాలు శుభ్రం చేశారు. అనంతరం ప్రభాత భేరి ప్రారంభించారు.ఈడి చందన్ కుమార్ సమంత నేతృత్వంలో మెయిన్ షాపింగ్ కాంప్లెక్స్ నుండి మెయిన్ గేట్ వరకు నిర్వహించారు. అనంతరం సమంత మాట్లాడుతూ రోజువారీ జీవితంలో పరిశుభ్రతను సమగ్రపరచడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. "స్వచ్ఛతను ఒక నిర్దిష్ట పక్షం రోజులకే పరిమితం చేయకూడదుబీ ప్రతి రోజును స్వచ్ఛత దివస్గా జరుపుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు, పట్టణ నివాసితులు తమ పరిసరాల్లో పరిశు భ్రతను కాపాడుకోవడానికి సమిష్టి బాధ్యత తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో. ఎన్టిపిసి జాతీయ ద్వైపాక్షిక కమిటీ సభ్యులు బాబర్




సలీం పాషా దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంతబీ జనరల్ మేనేజర్లు (ఆపరేషన్స్) శ్రీ కె.సి. సింఘా రాయ్బీ గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర్ సీనియర్ దీప్తి మహిళా సమితి సభ్యులు, యూనియన్ మరియు అసోసియేషన్ ప్రతినిధులు ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు వంటి వివిధ వాటాదారులు చురుకుగా పాల్గొన్నారు.

# మే 20 జాతీయ సమ్మె జూలై 9 కి వాయిదా

## మే 20న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

న్యూ ఢిల్లీ లో 11 జాతీయ కార్మిక సంఘాలు, అసోసియేషన్స్, ఫెడరేషన్ల నాయకులు సమావేశమై దేశంలో నెలకొని ఉన్న పరిస్థితులను సమీక్షించింది. దేశంలో నెలకొని ఉన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్ట్యా, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా మే 20న జరగవలసిన జాతీయ సమ్మెను 2025 జూలై 9 కి వాయిదా వేయడం జరిగింది. జాతీయ సమ్మెను వాయిదా వేయడమే జరిగింది తప్పితే రద్దు చేయలేదు. అయితే మే 20న మాత్రం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఐక్యవేదిక నిర్ణయం చేసింది.కావున కార్మిక వర్గం నిరంతరం ఆందోళన పోరాటాలను కొనసాగిస్తూ జూలై 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంసిద్ధులను చేయడాన్ని కొనసాగించాలి అని పిలుపునిచ్చింది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులు, వారు పనిచేస్తున్న పారిశ్రామిక సంస్థలు, చిన్న మధ్య తరగతి పరిశ్రమలు, షాప్ల తదితరుల సంస్థల యజమానులు మార్పును గమనించి కార్మిక వర్గం చేస్తున్న పోరాటానికి సహకరించవలసిందిగా సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ తరఫున ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి రామాచారి ఒక ప్రకటనలో కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులపై రామగుండం నగర పాలక సంస్థ అధికారులతో సమీక్ష





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇందిరమ్మ ఇండ్లు , పి ఎం ఎ వై , రేషన్ కార్డు లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో శుక్రవారం ఆయా ధరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారికే ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూరేలా వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా డివిజన్ లలో పూడిక తో నిండిన కాలువల వివరాలు , మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి నివేదిక ఇవ్వాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హన్మంత రావు నాయక్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం పట్టణ అధ్యక్షున్ని సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్



**పెద్దపల్లి మే టౌన్ 16 అక్షరం న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి రామ్మూర్తి ఇటీవలే రజక సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులుగా ఎన్నుకోబడినందున వారిని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ లు బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ రజక సంఘం పట్టణ అధ్యక్షులుగా రెండు సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని ఈ కాల పరిమితిలో సమాజంలో మంచి పేరు తీసుకునిరావాలని అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అల్వాల రాజేందర్ మాజీ కౌన్సిలర్లు బిక్షపతి శ్రీధర్ వెన్నం రవీందర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా సబ్ స్టేషన్, వైరా టౌన్ –2 ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఫిషర్ కాలనీ, శాంతి నగర్, సంత బజార, కోటయ్య హాస్పిటల్ ఏరియా, యాదవ్ బజార, మహాలక్ష్మి టెంపుల్ ఏరియా, బీసీ కాలనీ పరిసర ప్రాంతంలో ఉదయం 9.00 నుండి 11.00 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు, ప్రజలు, రైతు, సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.కావున గృహ, వాణిజ్య, రైతులు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఆసిస్టెంట్ ఇంజనీర్ పి.సుందర్ కుమార్ కోరారు.

# జాతీయ డెంగ్యూ నివారణపై ప్రజలకు అవగాహన ర్యాలీ

## వైద్య ఆరోగ్య సిబ్బంది మున్సిపల్ అధికారులు డ్రైడే ఫ్రైడే నిర్వహించాలి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి




**పెద్దపల్లి టౌన్ మే 16 అక్షరం న్యూస్**

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవన్ని పురస్కరించుకొని శుక్రవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ ర్యాలీని డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి జండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు చేయడం జరిగింది ఈ సంధర్బంగా డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ ఇంకో 15 రోజులలో వర్షా కాలం ప్రారంభం కానుంది అని దోమలు పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు దోమల ద్వారా డెంగ్యూ మరియు ఇతర కీటక జనిత వ్యాధులు రాకుండా దోమల వృద్ధిని హరికట్టుటకు వివిధ ప్రభుత్వ శాఖలను ముఖ్యంగా మున్సిపాలిటీ గ్రామ పంచాయితీ సిబ్బందిని మరియు ప్రజలను భాగసౌమ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా డెంగ్యూ వ్యాధిని ఆరికట్టుటకు దోమల నిర్మూలనకు అవగాహాన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకేళ్తున్నామని అన్నారు ఆరోగ్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో డ్రైడే పాటించేలా చేయాలి అని అన్నారు దోమలు గుడ్లు పెట్టకుండ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని నీటి పాత్రలు ట్యాంక్ లను మూసి వుంచాలి అని అన్నారు వ్యక్తిగతంగా కూడా దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు పగిలిన డ్రమ్ములు కొబ్బరి చిప్పలు సీసాలు కూలర్లలలో నీరు నిల్వ వున్న దోమలు గుడ్లు పెట్టును కావున వాటిని తోలగించాలని అన్నారు జ్వరము వచ్చిన యెడల దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు డెంగ్యూ జ్వరం వచ్చిన వ్యక్తిని కుట్టిన దోమ ఆరోగ్య వంతమైన వ్యక్తిని కుట్టినచో ఈ వ్యాధి సోకుతుంది కావున జ్వరం వచ్చిన వ్యక్తిని దోమలు కుట్ట కుండా జాగ్రత్త పడాలని అందుకు దోమ తెరలు కట్టిన మంచంలో పడుకోవాలి అని ఇది డెంగ్యూ వ్యాప్తిని అరికట్టడానికి చాలా ముఖ్యం అని అన్నారు డెంగ్యూ జ్వరం వచ్చినాక ఆసుపత్రులకు ఖర్చు పెట్టడం వ్యాధి తగ్గుతోందా లేదా అనే వత్తిడికి గురి కావడం కుటుంబంపై ఆర్థిక భారంకు గురికి అయ్యే బదులు కిటికీలకు దోమ తెరలు మెష్ లను బిగించుకోవాలి అని అన్నారు అలా దోమ కాటు నుండి రక్షణ పొందాలని తద్వారా వచ్చే వ్యాధుల బారిన పడకుండా చూసు కోవాలి అని ప్రజలను కోరినారు ఈ కార్యక్రమములో డాక్టర్ బి.శ్రీరాములు ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ రాజమౌళి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి ప్రోగ్రాం అధికారి ఎస్.వేంకటేశ్వర్లు డిప్యూటీ డెమో కె. రమేష్, డి.పి.ఎమ్.ఒ. టి. రాజేశం యం.పి.హెచ్.ఇ.ఒ పి. రవీందర్ బి. అంజయ్య సబ్ యూనిట్ అధికారులు సి.హెచ్. శ్రీనివాస్ ఆరోగ్య పర్యవేక్షకులు రాఘవాపూర్ మరియు రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు యం.పి.హెచ్.ఎ ఫిమేల్ మేల్ ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.

## లిసింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల

# పరిష్కారానికి హైదరాబాద్ ఇందిర పార్క్ వద్ద ధర్నా

### సాదినేని వెంకటేశ్వరరావు ఐ ఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యల పరిష్కారానికి ఈరోజు మారుపేరు బాధితులు హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నా కు మారుపేర్ల బాధిత సంఘం నాయకులు శ్రావణ్ అధ్యక్షతన జరిగిన లిఈ ధర్నా నుద్దేశించి ఐ ఎఫ్ టీ యు జాతీయ ఉపాధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావులి మాట్లాడుతూ సింగరేణి సంస్థలు గత 30 సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసి అనారోగ్య కారణాల వలన కార్పొరేట్ మెడికల్ బోర్డు వారిచే మెడికల్ ఇన్వాలిడెట్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు మారుపేర్ల పై ఉద్యోగం చేసిన వారిని రెండు పేర్లు ఉన్నాయని కారణంతో దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా గత 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. సకాలంలో సింగరేణి ఉద్యోగం రాక ఎలాంటి ఉపాధి మార్గం లేక కార్మికుల పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని వారి కుటుంబాల పోషణకు భారంగా మారిందన్నారు. గతంలో మారుపేరుల సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు ఈనాటికీ మారుపేరుల సమస్యను పరిష్కరించలేదన్నారు.

ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షురాలు విమల, ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, మారుపేర్ల బాధిత సంఘం నాయకులు ఓం ప్రకాష్, తిరుమల శ్రీనివాస్, రామిల్ల సందీప్, పల్లె సంతోష్, బాబు లతో పాటు 100 మంది పాల్గొన్నారు.

# దీన స్థితిలో నిరుపేద కుటుంబం..!

**- అనారోగ్యంతో మంచం పట్టిన భర్త**
**- కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న భార్య**
**- రాగి జావా అమ్ముతూ తల్లికి ఆసరాగా నిలుస్తున్న బీ టెక్ చదివే కూతురు**
**- అండగా నిలిచిన శ్రీ సీతారామ సేవా సమితి సంస్థ**
**- 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ**
**- రూ.2,500 ఆర్థిక సహాయం అందజేత**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అనేక సమస్యలతో సతమతమవుతున్న ఒక నిరుపేద కుటుంబానికి ఎన్టీపీసీ అన్నపూర్ణ. కాలనీ కి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి అండగా నిలిచింది.

పాపం నిరుపేద కుటుంబాన్ని దేవుడు పగబట్టినట్టు ఉన్నాడు. ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు.. ఇంకోవైపు అనారోగ్య సమస్యలతో కుటుంబం పూట గడవని స్థితిలో తల్లడిల్లుతోంది.

గోదావరిఖని మార్కండేయ కాలనికీ చెందిన దుర్గం రాముకు భార్య రేణుక, బీటెక్ చదివే కూతురు ఆశ్రీత, టెన్త్ చదివిన కొడుకు వంశీకృష్ణ ఉన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిచేసిన రాముకు రెండేళ్ల క్రితం పక్షవాతం తో పాటు కిడ్నీ సంబంధిత సమస్యలు రావడంతో మంచానికి పరిమితమయ్యాడు. దీంతో కుటుంబం నడవడం కష్టం కావడంతో రాము భార్య ప్రైవేట్ ఆస్పత్రిలో స్వీపర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. తల్లికి తోడుగా ఉండేందుకు బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న కూతురు ఆశ్రీత, ఉదయం సాయంత్రం రోడ్లపై రాగి జావా విక్రయిస్తోంది. అలాగే టెన్త్ పూర్తి చేసిన కొడుకు వంశీకృష్ణ కూడా ఉదయం న్యూస్ పేపర్ వేస్తూ తల్లికి తోడుగా ఉంటున్నాడు. ఒకవైపు రాముకు ప్రతినెల వైద్యం అందించడానికి డబ్బులు సమకూర్చడానికి ఇబ్బంది పడుతూనే, ఇంకో దిక్కు కూతురు, కొడుకు చదువులకు డబ్బులు లేక ఆ తల్లి తల్లడిల్లుతోంది. విషయం తెలిసిన ఎన్టిపిసి లోని శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించారు. శుక్రవారం ఈ నిరుపేద కుటుంబాన్ని శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు నేరుగా కలుసుకొని కుటుంబానికి ధైర్యం చెప్పారు. 50 కిలోల బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు రూ.2,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాన్నీ ఆదుకునేందుకు మానవతా హృదయాలు ముందుకు రావాలని కోరారు. పిల్లల చదువు బాధ్యతలు స్వీకరించడంతోపాటు కుటుంబం పోషణకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడానికి పలువురు స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచంద సంస్థల ఐక్య వేదిక తరుపున ఫైట్ ఫర్ బెస్ట్ సొసైటీ ప్రతినిధులు మద్దెల దినేష్, ప్రతినిధులు కంది సుజాత, జనగాం రాజేశ్వరి, లెనిన్, గౌస్, రమేష్ పాల్గొన్నారు.

## చల్లా కృష్ణ ఇంట ఉప్పలమ్మ వేడుక..

### హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ 59వ డివిజన్ (దానవాయిగూడెం) సీనియర్ నాయకులు చల్లా కృష్ణ ఇంట్లో ఉప్పలమ్మ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చల్లా కృష్ణ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు..

### పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 16( అక్షరంన్యూస్)**

పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశు సంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పనిచేస్తాయని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.సరిహద్దు చెక్ పోస్టులు..పాలడుగు (వైరా) భస్వాపూరం క్రాస్ రోడ్డు (కొణిజర్ల )హనుమాన్ తండా (కల్లూరు )వెంకటగిరి క్రాస్ రోడ్డు (ఖమ్మం రూరల్) సుబ్లేడ్ క్రాస్ రోడ్డు (తిరుమలాయపాలెం ) పాలేరు సింగరేణిపల్లి ప్లాజా (కూసుమంచి )వల్లభి (ముదిగొండ )



# బడి ఈడు పిల్లలను మోడల్ స్కూల్లో చేర్పించండి

### టిఎంఎస్టిఏ జనగామ జిల్లా అధికార ప్రతినిధి గణేష్

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 16 :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ని ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తుందని తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా అధికార ప్రతినిధి కందగట్ల గణేష్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్స్ లేనిచోట తెలంగాణ మోడల్ స్కూల్స్ కి ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్టు ఇటీవల తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల నుండి సేకరిస్తున్న విషయాలని చూస్తే మనకు అవగతం అవుతుంది. ప్రముఖ విద్యాసంస్థ 'ఖాన్ అకాడమీ' మరియు మోడల్ స్కూల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేసవి సెలవుల నుండి ప్రత్యేక ఆన్లైన్ కోచింగ్ ప్రారంభించింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వలే ఐ.ఎఫ్.పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్) డిజిటల్ బోర్డ్స్ ద్వారా బోధనే కాకుండా అదనంగా మోడల్ స్కూల్లో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ భాగస్వామ్యంతో ప్రపంచ భవిష్యత్తును మార్చబోతున్న ఏఐ (కృత్రిమ మేధస్సు) ఫౌండేషన్ తరగతులు కూడా నిర్వహించడం జరుగుతున్నది. భారత ప్రభుత్వ నూతన విద్యా విధానం లో దేశంలోని అన్ని పాఠశాలలు ం2 పద్ధతిలో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్రంలో ం2విధానంలో నడుస్తున్న ఏకైక ప్రభుత్వ పాఠశాలలు మోడల్ స్కూల్స్ మాత్రమే కావున ప్రభుత్వం వీటిని మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది. త్వరలో మోడల్ స్కూల్స్ ప్రభుత్వ సొసైటీ పరిధి నుండి నేరుగా ప్రభుత్వ విద్యాశాఖ పరిధిలోకి వచ్చి మరింత ఫరిడవిల్లబోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 'రాయడం,చదవడం, మాట్లాడడం' పెంపొందించడం కోసం ప్రవేశపెట్టిన ఎఫ్.ఎల్.ఎన్. మరియు ఎల్.ఐ.ఎఫ్. తో పాటు మోడల్ స్కూల్లలో 6 నుండి 8 తరగతుల విద్యార్థులకు ప్రత్యేకంగా ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదివిన వాళ్లకి గ్రాడ్యుయేషన్ లెవెల్ లో ఎలాంటి ఫీజు ఉండదు. అయితేజనగామ జిల్లాలో కేవలం 8 మోడల్ స్కూల్స్ ఉండడం వల్ల లోకల్ మరియు నాన్ లోకల్ వాళ్లకి అందరికీ కూడాను అడ్మిషన్స్ ఇచ్చే అవకాశం ఉంది. అడ్మిషన్ టెస్ట్ రాసిన వారితో పాటు, రాయని వారు కూడా స్థానిక మోడల్ స్కూల్లో ప్రవేశం కోసం సంప్రదించవచ్చని గణేష్ తెలిపారు

## లక్ష్మీపురం ఎలుకలపల్లి గేట్ సమస్యల పరిష్కారం కోసం ఆర్జీ టు అధికారుల సందర్శన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు ప్రభావిత ప్రాంతం 14 డివిజన్లోని పలు సమస్యలపై ఆర్ జి 2 జి ఎం కి ఎమ్మెల్యే సిఫారసుతో ఆర్జి టు సంబంధించిన అధికారులు 14వ డివిజన్ లక్ష్మి పురం ప్రాంత సమస్యల పరిష్కార కోసం శుక్రవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఆర్జి 2 అధికారులు ధనుంజయ్ డిజిఎం సివిల్ నరేష్ సివిల్ సూపర్వైజర్ అధికారులు 8వ కాలనీ మెయిన్ రోడ్డు మరియు గోదావరిఖని వెళ్లే దారి మధ్యలో లక్ష్మి పురం సంబంధించిన ప్రాంతంలో ఒక బస్ షెల్టర్ మరియు ఎర్రగుంట చెరువు పైన రోడ్డు ఫార్మేషన్ మరియు రోడ్డు నిర్మించాలని మరియు సింగరేణి ఓసిపి వ్యర్థ నీరు చెరువులోకి మళ్లించాలనీ, ఈ ప్రాంతంలో బోర్ వెల్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరిక మేరకు అధికారులు నివేదిక తయారు చేశారు. సింగరేణి అధికారులకి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ కు ఈ ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు కందుల సతీష్ జిల్లా అధికార ప్రతినిధి మాజీ కార్పొరేటర్, చుక్కల శ్రీనివాస్ మహమ్మద్ గౌస్, కుంట సది ,కనకరాజు తిరుమల్, రాజు ఆర్జీ టు అధికారులు పరిశీలనకు వచ్చిన సమయంలో సంబంధిత సమస్యల గురించి వివరించారు.

## అందాల భామల కాళ్ళకాడ.. తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు..

### వీరవనితలు పుట్టిన గడ్డపై తెలంగాణ ఆడబిడ్డలకు అవమానకరం..

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16 /వైరా (అక్షరంన్యూస్)**

వీరవనితలు పుట్టిన నెలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్ళను మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించడం సరికాదన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ అభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరిమణుల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. విదేశీ అందగత్తెలకు తమ కాలు కడిగి రుమాలతో తుడిపించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఈ చర్య మహిళలకే కాదు తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాలు కడిగించడం, తుడిపించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని, తెలంగాణ గర్వించే సమ్మక్క, సారక్క పుట్టిన ప్రాంతంలో ఇలాంటి అవమానం జరగడం బాధాకరమన్నారు. యావత్ మహిళా లోకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వనితల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

# ఉగ్రవాదులను తుద ముట్టించాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 16 :**

భారత్, పాకిస్తాన్ మధ్య జరుగు తున్న యుద్ధం ఇకనైనా ఆపాలి, సామాన్య ప్రజల ప్రాణాలను హరించే పాకిస్తాన్ ఉగ్రవాదులను తుద ముట్టించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లిలో గల కురుమ సంఘం భవనంలో సిపిఐ పార్టీ నాయకులు నాల్కపల్లి దావీద్, ఊడుగుల జయమ్మ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సిపిఐ పార్టీ మండల నాల్గవ మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఆది సాయన్న, పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని పర్యాటక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్లోని పహాల్గం లో పర్యటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ఆయన ఖండించారు.దేశంలో సామాన్య ప్రజలపై మరణ హోమం సృష్టిస్తున్న ఉగ్రవా దులను కఠినంగా శిక్షించాలని అందుకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలియజేశారు.భారత ప్రభుత్వం యుద్ధం ఆపి సామాన్య ప్రజల ప్రాణాలను రక్షించాలని అయన కోరారు. కేంద్రంలో మోడీ ఓవైపు కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, మరో వైపు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుండగా వాటిని అడ్డుకట్ట వేయడానికి భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ తరుపున పోరాటం ఒక్కటే మార్గం అన్నారు.భారతదేశ లౌకిక వాదానికి,మతసామర స్యానికి ప్రతీకలైతే మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చి,మతాల మధ్య చిచ్చు పెడతూ,కలిసి ఉన్న ప్రజల మధ్య అనైక్యతను సృష్టిం చే లక్ష్యంతో కేంద్రం అనుసరిస్తున్న విధానాలు దేశానికి మంచిది కాదన్నారు. భారతదేశంలో త్యాగాల పునాదులపై ఎదిగి 100 సంవత్సరాల గణ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శ్రమజీవులకు అండగా నిలుస్తూ నేడు మహావృక్షమై దేశంలో 29 రాష్ట్రాలకు విస్తరించిందడం పట్ల అయన హర్షం వ్యక్తం చేశారు. సిపిఐ పార్టీ భారత రాజ్యాంగ రక్షణ, మతసామరస్యం, స్వచ్ఛమైన నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు కట్టుబడి ఉందన్నారు.కార్పొరేట్ శక్తుల చేతిలో దోపిడీకి గురవుతున్న కార్మికులు పక్షాన సిపిఐ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని అయన తెలియజేసారు. అనం తరం బూమల్ల సుధాకర్ ఆధ్వ ర్యంలో 20 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరగా వారికీ సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తదనంతరం వీరంతా కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, పార్టీ నాయకులు మడి కంటి సోమయ్య, ముప్పిడి ఎల్లయ్య, పసుల దానియల్, కందుకూరి మల్లేష్, బిర్రు నాగేష్, జెనిగల అంజయ్య, జూకంటి రామచంద్రయ్య, అబ్బయ్య, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రపంచ డెంగ్యూ నిర్మూలన దినోత్సవం ర్యాలీ..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 16/ తల్లాడ (అక్షరంన్యూస్)**



తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రపంచ డెంగ్యూ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీ శుక్రవారం నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రజలకు డెంగ్యూ వ్యాధి లక్షణాల, వ్యాధి రావటానికి కారణాలు మరియు డెంగ్యూ వ్యాధి నిర్మూలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు.ఈ డెంగ్యూ వ్యాధి మన ఇంటి పరిసరాలలో నీటి నిల్వలలో ఉండే టైగర్ దోమ లేదా మచ్చల దోమ కాటు వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది కావున డెంగ్యూ వ్యాధిని నిర్మూలించాలి అంటే మన ఇంటి పరిసరాలలోని పాత టైర్లు సీసాలు జాడీలు వాడని రోడ్డు పాత కూలర్లు పూల కుండీలు మొదలైన వాటిలోని నీటిని తొలగించాలి.ఈ నీటిలోనే డెంగ్యూ వ్యాధిని కలగజేసే టైగర్ దోమ లేదా మచ్చల దోమ వృద్ధి చెందుతుంది. కాబట్టి మన ఇంటి పరిసరాలలోని పాత టైర్లు కొబ్బరి బోండాలు సీసాలు మొదలైన వాటిలో అన్ని నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి మరియు ప్రతి శుక్రవారం డ్రైడే ను పాటించినట్లయితే ఈ యొక్క దోమల వృద్ధిని అరికట్టవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ డాక్టర్ నీలిమ హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ పెద్ద పుల్లయ్య కమల భద్రమ్మ ఝాన్సీ లక్ష్మి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ సైన్యంలోకి పౌరులను కుక్కల్లా బంధించి పట్టుకెళ్తున్నారు : పుతిన్



రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య కొన్ని గంటల్లో శాంతి చర్చలు మొదలుకానున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ సైన్యంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆ దేశం ప్రజలను బలవంతంగా సైన్యంలో చేరుస్తోందని ఆరోపించారు. బిజినెస్ రష్యా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయాన్ని స్పుత్నిక్ న్యూస్ తన కథనంలో వెల్లడించింది. బిజినెస్ రష్యా ఆర్గనైజేషన్ సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ.. ఉక్రెయిన్ తన దేశంలో పౌరులను బలవంతంగా సైన్యంలో చేర్చుకుంటోందని, రష్యాలో మాత్రం యుద్ధంలో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్న వాలంటీర్ల సంఖ్య క్రమంగా పెరుగుతోందని చెప్పారు. తమ సైన్యం భయపెట్టడం కంటే స్వచ్ఛందంగా చేర్చుకోవడాన్నే నమ్ముతుందని అన్నారు. ఉక్రెయిన్ యువతలో సైన్యంలో చేరాలన్న ఉత్సాహం ఏమాత్రం లేదని, కానీ రష్యన్స్ మాత్రం మిలిటరీపై ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. ఉక్రెయిన్‌లో ప్రజలను వీధి శునకాల వలే పట్టుకొని బస్సుల్లో ఈడ్చుకెళ్తున్నారని పుతిన్ అన్నారు. ఇప్పటివరకు ఇలా 30 వేల మందిని తీసుకెళ్లారని చెప్పారు. కానీ రష్యాలో అలా కాదని, పౌరులే స్వచ్ఛందంగా వస్తారని తెలిపారు. ఇప్పటివరకు అలా దాదాపు 60 వేల మంది ముందుకొచ్చినట్లు వెల్లడించారు. కాగా, ఇటీవల ఉక్రెయిన్‌లో సైనిక నియామకాలు వివాదంగా మారాయి. పౌరులను పోలీసులు వెంటాడి తీసుకెళ్తున్నారు. ఈ నియామకాలను బసిఫికేష న్‌గా వ్యవహరిస్తారు. బస్సుల్లో ఎక్కించి తరలిస్తుండటంతో దీనికి ఆ పేరు వచ్చినట్టు తెలుస్తోంది.

# ఈ నెల 17 నుంచి ఐపీఎల్.. బీసీసీఐకి కీలక రిక్వెస్ట్ చేసిన సునీల్ గవాస్కర్..



2025 ఎ ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 మళ్లీ మొదలు కానున్నది. పాకిస్తాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బీసీసీఐ ఐపీఎల్‌ను నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పరిస్థితులు చక్కబడడంతో ఐపీఎల్ మిగతా మ్యాచులను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నెల 17 నుంచి మిగతా మ్యాచులు జరుగనున్నాయి. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్‌తో ఐపీఎల్ పునః ప్రారంభంకానున్నది. ఈ క్రమంలో ఐపీఎల్‌ని సాధారణంగానే నిర్వహించాలని బీసీసీఐకి టీమిండియా దిగ్గజ బ్యాట్స్‌మెన్ సునీల్ గవాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల చాలామంది తమ ప్రియమైన వారిని కోల్పోయారని.. మ్యాచుల సమయంలో స్టేడియంలో మ్యూజిక్, డీజేని ప్లే చేయొద్దని రిక్వెస్ట్ చేశారు. మెగా ఈవెంట్‌లో ఇప్పటి వరకు దాదాపు 60 మ్యాచులు ఆడామని.. ఇంకా 15-16 మ్యాచులు మిగిలి ఉన్నాయనుకుంటున్నానన్నారు. పెహల్గాం ఘటనతో పాటు సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయిన విసయం తెలిసిందే. ఈ క్రమంలో మ్యాచ్ సమయంలో మ్యూజిక్, డీజేనీ ఉపయోగించకూడదని ఆశిస్తున్నానన్నారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాల భావాలను గౌరవించడం అవసరమని గవాస్కర్ పేర్కొన్నారు. మ్యాచ్ సమయంలో చీర్‌లీడర్స్ ఉండకూడదన్నారు.

తమవారిని కోల్పోయిన కుటుంబాల భావాలను మనం గౌరవించగలిగేలా క్రికెట్ మాత్రమే ఆడాలన్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్‌ను బీసీసీఐ వారం రోజుల పాటు వాయిదా వేసింది. అంతకు ముందురోజు ధర్మశాలలో పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్ సైతం రద్దయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 57 మ్యాచులు జరిగాయి. ఫైనల్‌తో సహా 17 మ్యాచుల కోసం బీసీసీఐ సవరించిన షెడ్యూల్‌ని ప్రకటించింది. రద్దయిన పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ మళ్లీ నిర్వహించనున్నారు. రెండుజట్ల మధ్య మ్యాచ్ మే 24న జైపూర్‌లో జరుగనున్నది. వాస్తవానికి మొదట ప్రకటించిన షెడ్యూల్ మే 25న జరగాల్సి ఉండగా.. ప్రస్తుతం సవరించిన షెడ్యూల్ మేరకు మే 3న

# బీఎస్ఎఫ్ జవాన్‌ను భారత్‌కు అప్పగించిన పాక్



పొరపాటున అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ)ని దాటి పాక్ భూభాగంలోకి వెళ్లిన బీఎస్ఎఫ్ జవాన్‌ను పాక్ ఎట్టకేలకు భారత్‌కు అప్పగించింది. ఇవాళ అట్టారి చెక్ పోస్ట్ వద్ద జవాన్‌ను పాక్ రేంజర్లు భారత అధికారులకు అప్పగించారు. గత నెల 23న మధ్యాహ్నం సమయంలో భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) జవాన్ పూర్ణమ్ కుమార్ షా అనుకోకుండా పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ)ని దాటి పాక్ భూభాగంలోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. దీంతో అతన్ని పాక్ రేంజర్లు తమ అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి అతడి విడుదలపై భారత అధికారులు పాక్‌తో సంప్రదింపులు జరుపుతూ వచ్చారు. ఈక్రమంలో ఇవాళ ఎట్టకేలకు సదరు జవాన్‌ను భారత్‌కు అప్పగించారు. 182 బీఎస్ఎఫ్ బెటాలియన్‌కు చెందిన సింగ్ పశ్చిమ బెంగాల్ వాసి. ఫిరోజ్‌పూర్‌లో ఇండో-పాక్ సరిహద్దు వద్ద ఆయన కొంతమంది రైతులతో కలిసి అనుకోకుండా భారత సరిహద్దును దాటి పాక్ ప్రాంతంలోకి అడుగుపెట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా, సైనికుడిని విడిపించడానికి భారత ఆర్మీ అధికారులు పాకిస్థాన్ రేంజర్లతో ఫ్లాగ్ మీటింగ్ జరిపారు. అయితే, బీఎస్ఎఫ్ జవాన్‌ను అప్పగించేందుకు పాక్ రేంజర్లు నిరాకరిస్తూ వచ్చాయి. ఆ జవాన్ ఆచూకీని కూడా చెప్పలేదు. దీంతో జవాను కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమ కుమారుడిని క్షేమంగా తీసుకురావాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

# డ్రోన్ దాడులకు కౌంటర్‌గా.. భార్గవాస్త్రను విజయవంతంగా పరీక్షించిన భారత్




ఆపరేషన్ సిందూర్ సమయంలో పొరుగు దేశం పాకిస్థాన్ ఎక్కువగా డ్రోన్లతో దాడికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డ్రోన్ దాడులను ఎదుర్కొనేందుకు భారత్ కౌంటర్ డ్రోన్ సిస్టమ్ 'భార్గవాస్త్ర'ను సిద్ధం చేసింది. సోలార్ డిఫెన్స్, ఏరోస్పేస్ లిమిటెడ్ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ సిస్టమ్‌ను భారత్ తాజాగా విజయవంతంగా పరీక్షించింది. ఒడిశాలోని గోపాల్‌పూర్ లో గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్ నుంచి పరీక్షించింది. మూడుసార్లు పరీక్షించగా.. భార్గవాస్త్ర రాకెట్ టార్గెట్‌ను కచ్చితత్వంతో హిట్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ భార్గవాస్త్ర డ్రోన్ సమూహాల ముప్పును ఎదుర్కోవడంలో చాలా కీలకం. భార్గవాస్త్ర అనేది ఒక కౌంటర్ డ్రోన్ వ్యవస్థ డ్రోన్ దాడులను దీటుగా ఎదుర్కొనేందుకు దీన్ని అభివృద్ధి చేశారు. ఈ కౌంటర్ డ్రోన్ సిస్టమ్ 2.5 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించగలదు. 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న వైమానిక వాహనాలను కూడా ఇది గుర్తించి, గైడెడ్ మైక్రో బాంబులను ఉపయోగించి వాటిని నిర్వీర్యం చేస్తుంది. భార్గవాస్త్ర వ్యవస్థకు ఏకకాలంలో 64 మైక్రో క్షిపణులను ప్రయోగించే సామర్థ్యం ఉంది. ఎక్కడికైనా సులువుగా, వేగంగా తరలించవచ్చు. ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కోసం అభివృద్ధి చేసిన మొట్టమొదటి మైక్రో క్షిపణి ఆధారిత కౌంటర్-డ్రోన్ వ్యవస్థ ఇది.

# మారని మద్యం ప్రియులు.. ఒక్కనెలలో ఎన్ని డ్రంకెన్ డ్రైవ్ కేసులో తెలుసా..

**- సైబరాబాద్‌లో నెలకు 1,100కు పైగా డ్రంకెన్ డ్రైవ్ కేసులు**



**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**
మద్యం ప్రియులు మారడం లేదు. పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేపట్టి కేసును మోదు చేస్తున్నా వారిలో మార్పు రావడం లేదు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైతే 10 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నా లెక్క చేయకుండా మద్యం తాగి వాహనాలను నడుపుతూనే ఉన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రతీ నెల 1,100కు పైగా డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదవుతున్నాయి. ఈ ఏడాది మార్చి నెలలో 1,115, ఏప్రిల్‌లో 1,049 కేసులు నమోదయ్యాయని పోలీసులు పేర్కొంటున్నారు. మద్యం తాగి వాహనాలను నడిపి పట్టుబడిన వారిలో ఎక్కువ మంది 21-40 ఏళ్ల వాయస్సు వారు, ద్విచక్రవాహనదారులు అధికంగా ఉన్నట్లు పోలీసులు విడుదల చేస్తున్న వివరాలను బట్టి తెలుస్తోంది. చాలామంది విద్యావంతులు, ఉద్యోగులు సైతం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడుతున్న సంఘటనలు ఉన్నాయి. ప్రజలు రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయంలో వృద్ధి



**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**
కొత్త ఆర్థిక సంవత్సరం తొలి నెలలోనే రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయంలో వృద్ధి సాధించింది. గత ఏప్రిల్‌తో పోల్చితే ఈ ఏప్రిల్‌లో రాబడి ఒక శాతం పెరిగింది. రియల్ ఎస్టేట్‌లో క్రయ విక్రయాలు పెరగడం, డిజిటలైజేషన్ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఇందుకు కారణమని అధికారులు భావిస్తున్నారు. కొంత కాలంగా స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకోవడం, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడంతో రిజిస్ట్రేషన్ల లావాదేవీలు గణనీయంగా పెరిగాయని, ఆర్థిక పురోగతికి ఈ వృద్ధి సంకేతంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. గత ఏడాది ఏప్రిల్‌లో రిజిస్ట్రేషన్ శాఖకు రూ.1,115.22 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏప్రిల్‌లో రూ.11.32 కోట్లు అదనంగా వచ్చింది. మరోవైపు, గత ఏప్రిల్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,24,157 దస్తావేజులు రిజిస్టర్ కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో మరో 18,755 డాక్యుమెంట్లు అదనంగా రిజిస్టర్ అయ్యాయి. ఇదే ఒరవడి ముందు కూడా ఉంటుందని జూన్ తర్వాత ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాదికి రిజిస్ట్రేషన్ శాఖ రూ.19,087 కోట్లు ఆర్జించాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టింది. గత ఏడాది రూ.18 వేల కోట్లు లక్ష్యంగా నిర్ణయించగా, రూ.14,307 కోట్ల ఆదాయం వచ్చింది.

# ఎందుకు అలా చేశారు

**15 ఏళ్లుగా ఒక్కరికే లేబుల్స్ వేసే కాంట్రాక్టు ఇవ్వడంపై ప్రభుత్వం సీరియస్ -నివేదిక అడగడంతో 'ఎక్సైజ్'లో హడావుడి**



**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**
మద్యం సీసాల మీద అతికించే లేబుల్స్ కాంట్రాక్టు ఆబ్కారీ శాఖ 15 ఏళ్లుగా ఒకే వ్యక్తికి కట్టబెట్టడాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియ్‌సగా తీసుకుంది. ఎందుకు అలా చేయాల్సి వచ్చిందో నివేదిక ఇవ్వాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించింది. దీంతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు హైరానా పడుతున్నారు. మద్యం సీసాలపై లేబుల్స్ అతికించే పనికి 2010లో బీవోటీ ప్రాతిపదికన ఎక్సైజ్ శాఖలో అడుగుపెట్టిన వ్యక్తి అప్పటి నుంచీ కొనసాగుతునే ఉన్నారు. టీజీ ఆన్‌లైన్, ఎన్ఐసీ వంటి సంస్థలు ప్రభుత్వ అవసరాల కోసం పని చేస్తున్నా.. ప్రభుత్వం టు ప్రభుత్వం ప్రాతిపదికన ఈ కాంట్రాక్టును అప్పగించేందుకు అవకాశం ఉన్నా.. ఎక్సైజ్ శాఖ కొంతమంది ఉన్నతాధికారుల ప్రయోజనాల కోసం.. ప్రభుత్వ సంస్థలను కాదని.. ప్రైవేటు వ్యక్తుల మీదనే ఆధారపడుతుంది. ఈ విషయంపై ఈ నెల 11న '15ఏళ్లుగా ఒక్కరికే కాంట్రాక్టా?' అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. ఆ కథనానికి ప్రభుత్వం స్పందించింది. కథనంలోని అంశాలను పేర్కొంటూ.. ఎందుకు అలా చేశారో నివేదిక ఇవ్వమని కోరింది. దీంతో ఆ శాఖ కమిషనర్.. మిగిలిన అధికారులతో వివరాలు సేకరిస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకుంటే కేసులు పెడతారా గంట రాములు యాదవ్



ఓదెల/ పెద్దపల్లి మే16(అక్షరం న్యూస్) అక్రమంగా చెరువులో మట్టిని తరలిస్తున్న లారీలను అడ్డుకున్న ప్రజలపై కేసులు పెట్టి జైల్లోకి పంపిస్తారా ఇలాంటి తాటాకు చప్పులకు ఎవరు భయపడాలని మట్టి దందాను ఆపకపోతే ఎంతటి పోరాడానికైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలం కొలనురు గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకున్న గ్రామస్తులు మీద అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు, మరియు పోలీస్ పోత్కపల్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ దందాలను ప్రశ్నిస్తే ప్రజలపై కేసులు పెట్టి ప్రజలను భయ్యా ఆందోళనకు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇసుక దండ మట్టి కొట్టడం అన్ని ఆపుతామని అన్ని దేవుళ్ళ మీద ఒట్టేసిన ఈ యొక్క ప్రభుత్వం నేడు మాట తప్పి ఇష్టం వచ్చినట్టుగా మట్టిని తరలిస్తూ వారి యొక్క దందాలు కొనసాగిస్తున్నారు ప్రజలు అడ్డుకుంటే ప్రజలపై కేసు నమోదు చేసి ప్రజలను బెదిరించడం జరుగుతుంది. ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం అంటే అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాడు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓదెల తాజా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడుశ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యక్షుడు సతీష్ కనకిరెడ్డి మాజీ ఎంపిటిసి అరెల్లి మొండయ్య సాతుర్ అనిల్ మార్క రవి తోపాటు బిఆర్ఎస్ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

## ధరణి పోర్టల్?తో రైతులు నిద్రలేని రాత్రులు గడిపారు - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- భూకమతాల మ్యాపులను పట్టాదారు పాసుపుస్తకంలో ముద్రిస్తాం...
- భూభారతి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం..
- నిర్మల్ ,అసిఫాబాద్ జిల్లాలో భూభారతి సదస్సులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్)గత ప్రభుత్వంలో కొంతమంది పెద్దల నిర్వాకం తొందరపాటు నిర్ణయాలతో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొవడంతో పాటు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈరోజు నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో కలిసి మంత్రి పాల్గొన్నారు. భూభారతి చట్టం అమలులో భాగంగా ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబోతున్నామని, తహసిల్దార్, ఆర్డిఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ, ఆపై ట్రిబ్యునల్ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థను ఈ చట్టం అనుసరించి రూపొందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాలుగు మండలాల్లో 13 వేల దరఖాస్తులు వచ్చాయని ఈనెల 30వ తేదీలోగా వీలైనంతవరకు సమస్యలను పరిష్కరిస్థామన్నారు.

ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా పారదర్శకంగా అందుబాటులోకి తేవడం, భూ సంబంధిత సమస్యలు వేగవంతంగా పరిష్కారం చేయడం, రైతులకు భూ సమాచారం అందుబాటులో ఉంచడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇకపై ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. భూకమతాల మ్యాపులను పట్టాదారు పాసుపుస్తకంలో ముద్రిస్తామని, ఇప్పటికే 6 వేలమంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమించామని మంత్రి చెప్పడం జరిగింది.

భూములు ఉన్న ప్రతి ఒక్కరికి భూభారతి చట్టం ద్వారా పూర్తి రక్షణ కల్పించడమే మన ప్రభుత్వ సంకల్పమని మంత్రి తెలిపారు.

## రండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందండి : బి. అశోక్



మద్నూర్ /మే 16 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ) రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలోని నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ల కొరకు గ్రామ గ్రామన విద్యార్థులకు అవగాహన కల్పించి అడ్మిషన్ల సంఖ్య పెంపుదల చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ కె. అశోక్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. శుక్రవారం రోజున మద్నూర్ ఉమ్మడి మండలాల్లో దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. వెంకటేష్ ఆధ్వర్యంలో కళాశాల లెక్చరర్లు రండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందండి అంటూ కర పత్రాలు ఇంటింటికి పంపిణి చేశారు. ఇంటర్ మీడియాట్ ఉత్తిరనులైన విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి యొక్క తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొంది ఉన్నత విద్య ఫ్రీ గా పొందాలని కోరారు. మద్నూర్ కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు ముఖ్యంగా పోటీతత్వ లక్షణాలు, ఉద్యోగ విషయ సూచిక, ఉన్నత లక్ష్యం సాధించేటట్లు విద్యార్థులకు తీర్చిదిద్దుట తగునటువంటి సూచనలు సలహాల ద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్ పాసైనా వారు దోస్త్ యాప్ ద్వారా డిగ్రీ అప్లయి చేసుకోవాలని కోరారు. డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి గ్రూప్ వివరాలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు ఉప కార వేతనాలు సౌకర్యాలు. ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుండి లెక్చరర్లకు మంచి స్పందన రావడం తో పాటు మా పిల్లలకు మద్నూర్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ యాప్ ద్వారా అడ్మిషన్లు చేయడం జరుగు తుందని తెలిపారు. దూర ప్రయాణం చదువు కంటే దగ్గర ఉన్నటువంటి కళాశాలలో అడ్మిషన్లు పొందేటట్లు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆసక్తి కనబడటం జరువుతుంది. ఉమ్మడి మండలం లోని ఆయా గ్రామాలలో డిగ్రీ కళాశాల లెక్చరర్లు బి. రాజు (బోటని అధ్యాపకుడు ), రాజు (ఆంగ్ల అధ్యాపకుడు ), రాథోడ్ రమేష్ (తెలుగు అధ్యాపకుడు ) డిగ్రీ అడ్మిషన్ల కొరకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అడ్మిషన్ల పెంపు కొరకు వాడ వాడ కు వెళ్లి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.

# డిఐసిఎస్‌సి ప్రాజెక్ట్ ఖమ్మం జిల్లా పాయిలట్‌గా ఎంపిక...







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్)ఖమ్మం జిల్లా:దేశవ్యాప్తంగా 10 జిల్లాల్లో ప్రారంభమైన డిఐసిఎస్ సీ ప్రాజెక్టులో ఖమ్మం జిల్లాను ముఖ్యంగా (పాయిలట్‌గా) ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 137 మంది ఎస్ హెచ్ జి (స్వయం సహాయక సంఘాల) మహిళలు ఎంపికయ్యారు.ఎస్ ఈఆర్ పి మరియు సిఎస్ సీ కలిసి, ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు మోడల్ సిఎస్ సి కేంద్రాలు స్థాపించేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ కేంద్రాలు రాజీవ్ యువ వికాసం మరియు డిఐసిఎస్ సి ద్వారా మంజూరవుతాయి. ఈ కార్యక్రమంలో 70 మంది మహిళలుఆర్ ఎస్ ఈటిఐ%×% సంస్థలో వ్యాపార శిక్షణ పొందారు. పిడి ఆర్డిఓ సన్యాసయ్య ప్రాజెక్ట్ నుంచి వచ్చిన సభ్యులు మాట్లాడి,వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఐడి ఓసి కార్యాలయాన్ని సందర్శించి, ఆర్డీవో కి కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న మహిళలకు అభినందనలు చెప్పారు. ప్రభుత్వం తీసుకుంటున్న మంచి కార్యక్రమాలకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐసి ఎస్ సి రాష్ట్ర ఇంచార్జి హరికృష్ణ కుమార్, సిఎస్ సి జిల్లా కోఆర్డినేటర్ ఫయాజ్, జిల్లా మేనేజర్ సురేష్, ఆర్ ఎస్ ఈటిఐ సిబ్బంది, మరియు ఎస్ హెచ్ జి మహిళలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

- తహశీల్దార్ పున్నంచందర్.
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం..
- బోనకల్ మండలం గోవిందాపురం(ఏ) గ్రామంలో రెవెన్యూ సదస్సులను • నిర్వహించిన తహశీల్దార్.





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్)

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ ఏ. పున్నం చందర్ అన్నారు. మంగళవారం బోనకల్ మండలం గోవిందాపురం(ఏ) గ్రామంలో తహసీల్దార్ రెవెన్యూ సదస్సు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గోవిందాపురం(ఏ) గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 52 దరఖాస్తులను అధికారులు స్వీకరించి, రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శర్మ, బోనకల్ మండల ఆర్ఐ మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )మే 16: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన వరంంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై నిడిగొండ పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. యదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన బర్ల రాజు (37) మండలంలోని నిడిగొండ గ్రామంలో గత కొద్ది నెలల నుండి హెూటల్ ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నాడు. నిడిగొండ గ్రామంలో నివాసముంటున్న రాజు తన మోటారు సైకిల్ పై హెూటల్ కు వస్తున్న క్రమంలో యూ-టర్న్ వద్ద హన్మకొండ నుండి జనగాచు వైపు వెళ్తున్న కారు, మోటారు. సైకిల్ ను ఢీ కొట్టింది, ఈ ఘటనలో మోటారు సైకిల్ నడుపుతున్న రాజుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండ చర్యలు తీసుకుని మృత దేహాన్ని జనగామ జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించా రు స్థానిక ఎస్సై డి నరేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు

## సమస్యల పరిష్కారం కోసమే మధ్యవర్తిత్వ కేంద్రాలు

**సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 16: వివాదాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసమే మధ్యవర్తిత్వ కేంద్రాలనుఏర్పాటు చేస్తున్నామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్ అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్ లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వజన మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న వివాదాలతో కోర్టులు,పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి సమయంతో పాటు డబ్బులు వృధా చేసుకోవద్దని, మధ్యవర్తిత్వ కేంద్రాలలో సమస్యలు పరిష్కరించుకుంటే బందాలు బలపడుతాయని అన్నారు. జిల్లాలో మొట్ట మొదట ఇబ్రహీంపూర్ లో మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నరేష్, ఎం.శం కరయ్య, దర్శయ్య,రమేష్, కృష్ణారెడ్డి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్), మే 16: ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన ఒక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నిడిగొండ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల క దనం ప్రకారం గ్రామానికి చెందిన కొమ్మగళ్ల కృష్ణ (47) తాపీ మేస్త్రి, పెయింటర్ గా పని చేస్తు జీవనోపాధి పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులకు తోడు కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన కృష్ణ బస్టాండ్ సమీపంలో ఉన్న వెంచర్ లో పురుగుల మందు తాగి భార్య సుగుణకు ఫోన్ చేసి తాను పు రుగుల మందు తాగానవి చెప్పి ఫోన్ కట్ చేశాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన సుగుణ కుటుంబ సభ్యులతో వెంచర్ వద్దకు వెళ్లి చూడగా, కృష్ణ అప్పటికే అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చికిత్స నిమిత్రం అనగామ జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు చందు. అదిత్య ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డినరేష్ తెలిపారు.

# వైరా నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షునిగా కుదురుపాక వెంకటేశ్వర్లు




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16 /వైరా (అక్షరంన్యూస్)

వైరాలో శుక్రవారం జరిగిన నాయి బ్రాహ్మణ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీపడ్డారు. అధ్యక్షుడిగా కుదురుపాక వెంకటేశ్వర్లు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో 103 ఓట్లు పోలుగా, కుదురుపాక వెంకటేశ్వర్లు 52 ఓట్లు, దేవరకొండ శ్రీనివాసరావుకు 40, నంద్యాల పుల్లయ్యకు 11 ఓట్లు లభించాయి .ఈ ఎన్నికలను అందరూ కలిసి ప్రశాంతంగా నిర్వహించుకున్నారు. 12 ఓట్ల మెజార్టీతో కుదురుపాక వెంకటేశ్వర్లు విజయం సాధించారు ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు.....





- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు..
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్)

యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూలి రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.

రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూలి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.

ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిపౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూలి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు.గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 ర్ బీ లో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు.

ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.

గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూలి జిల్లాలో పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## కలెక్టర్ గారు అన్నారుగూడెం ఎస్సీ కాలనీపై దృష్టి సారించరు ..

- మోకాల్లోతు వర్షపు నీరు..
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16/ తల్లాడ (అక్షరంన్యూస్)

కలెక్టర్ గారు తమ కాలనీపై దృష్టి సారించాలని తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు మొరపెట్టుకుంటున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సి హరిజనవాడ కాలనీకి వెళ్లి రోడ్డులో వర్షపు నీరు మోకాల్లోతు నిల్వ ఉండి చిన్నపాటి చెరువును తలపిస్తోంది. సిసిరోడ్డు ఉన్నప్పటికీ ఆ ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో వర్షపు నీరు డ్రైనేజీ లేకపోవడంతో ఎటువైపు వెళ్లే పరిస్థితి లేకుండా పోతుంది. దీంతో స్థానికులు, కాలనీవాసులు ఆ రోడ్డులో నడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా దోమలు స్వైర విహారం చేస్తూ రోగాల బారిన పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినప్పటికీ ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. తూతూమంత్రంగా పనులు చేపడుతున్నారు. రానున్నది వర్షాకాలం నేపథ్యంలో కలెక్టర్ గారు దీనిపై దృష్టి సారించి ఆ ప్రాంతంలో సిసి రోడ్డు వేసి తమ బాధలు తీర్చాలని కాలనీవాసులు, స్థానికులు కోరుతున్నారు.



## ఆరెంపుల గ్రామంలో మన ఊరు,మన బడి ..




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో బడిబాట నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుట్ట.పద్మ మాట్లాడుతూ.. గ్రామంలో వివిధ సెంటర్ లలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి వారికి ఈ విద్యా సంవత్సరంలో ఆరెంపుల పాఠశాల యొక్క విధి విధానాలను తెలియజేస్తూ, పాఠశాల వయసుగల పిల్లలను చేర్పించవలసిందిగా కోరారు.అలాగే ప్రైమరీ స్కూల్ నందు ఆట పాటలతో ఉన్నతమైన విద్యను అందించటం జరుగుతుందని,పాఠశాలలో లభిస్తున్న వివిధ సౌకర్యాలు ఉచిత రెండు జతల ఏకరూప దుస్తులు మరియు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకములు, రుచికరమైన, పౌష్టిక ఆహారముతో కూడిన మధ్యాహ్న భోజనం,విశాలమైన ఆట స్థలము, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణములో విద్యను అభ్యసించడానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి ఉపాధ్యాయ బృందం అందరూ క్వాలిఫైడ్ టీచర్స్ మరియు 20 సంవత్సరాల పైగా అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని తెలియజేశారు. పాఠశాల ఏఏ పిసి చైర్మన్ పప్పుల విజయ మాట్లాడుతూ..మన ఊరు,మన బడి మనందరి బాధ్యత అని,పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచుటకు మనందరం కలిసి పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.కె.నాగుల్ మీరా,సి హెచ్. ఎన్.ఎల్ జ్యోతి,ఎస్.విజయశీల గ్రామస్తులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి..

- గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలు ఎవరు కావద్దు..
- మీ బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు..
- మీ కుటుంబాలకు దూరం కావద్దు..
- మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ లకు సహకరించాలి..
- వైరా ఎస్సై పి రామారావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 16/ వైరా (అక్షరంన్యూస్)

యువత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు అలవటు పడి మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వైరా ఎస్సై పి. రామారావు యువతకు సూచించారు. గురువారం

ఎస్సై రామారావు మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యులలో లేదా బందువులలో , స్నేహితులలో ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు అయినట్లయితే అలాంటి వారి వివరాలను పోలీసులకు అందించాలని ఆయన సూచించారు. గంజాయి పెంఛిన, ఇతర నిషేధితమత్తు పదార్థాలు పెంచిన, , రవాణా చేసిన అలాంటి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని సూచించారు. యువత గంజాయికి బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని మత్తుకు అలవాటు కావడంతో జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు కుటుంబ సభ్యులు మానసిక క్షోభకు గురైవుతున్నారని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని, గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు.



మత్తు పదార్థాల నిర్మల కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .అదేవిధంగా తెలియని వ్యక్తులు మీకు ఏమైనా పట్టుకోమని ఇస్తే వాటిని పట్టుకోవద్దని ఎస్సే రామారావు సూచించారు.

## ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్‌లో వార్-2

**20న టీజర్ విడుదలకు సన్నాహాలు**




:బాలీవుడ్‌లో ఇదివరకు సంచలన విజయం అందుకున్న యాక్షన్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'వార్ 2'. 2019లో విడుదలైన మొదటి భాగంలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ఇప్పుడు ఈ సీక్వెల్‌కి మరింత క్రేజీగా రూపొందించడానికి పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ రంగంలోకి దిగాడు. ఇది ఎన్టీఆర్‌కి బాలీవుడ్‌లో తొలి చిత్రం కావడంతోనే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 'బ్రహ్మాస్త్ర' వంటి విజువల్ వండర్‌ని తెరపైకి తీసుకొచ్చిన అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి సరికొత్త మేకింగ్ కథాంశం ఉండబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఎలా ఉండబోతుందనేది అభిమానుల్లో పెద్ద క్యూరియాసిటీగా మారింది. కొన్ని లీకుల ప్రకారం, ఆయన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని, అయితే అది పూర్తిగా విలన్ కాదని.. గ్రే షేడ్స్ కలిగిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని సమాచారం. కొత్త లుక్‌లో ఎన్టీఆర్ స్క్రీన్‌పై ఎలా కనిపిస్తాడన్నదే ఇప్పుడు ప్రధాన చర్చాంశం. ఇక ఈ సినిమాకు సంబంధించి టీజర్ విషయానికి వస్తే.. ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 సందర్భంగా చిత్ర యూనిట్ రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో ఉంది.

## రామాయణంలో మండోదరిగా కాజల్ ?



టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ఇటీ–వల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు– తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు– తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు– వార్తలు వస్తున్నాయి. కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు–, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటు–కున్నారు. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. రావణుడి పట్టపురాణిగా ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు– సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కాజల్ అగర్వాల్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు. నితీష్ తివారి 'రామాయణం' మూడు భాగాలుగా తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటు–ందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతికతతో ఈ చిత్రం రూపొందనుంది.



# షెఫాలీ వర్మ, ఆల్ రౌండర్ స్నేహ రాణాకు పొట్టి ఫార్మాట్ లో చోటు

ఇంగ్లాండ్ తో వన్డే, టీ20 సిరీస్ కు భారత జట్ల ప్రకటన

వచ్చే నెలలో ఇంగ్లాండ్ లో పర్యటించబోయే భారత మహిళా జట్టును బీసీసీఐ సెలెక్షన్ కమిటీ తాజాగా ప్రకటించింది. జూన్ 28 నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనలో ఐదు టీ20ల సిరీస్, జూలై 16 నుంచి మూడు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది. ఇటీవల శ్రీలంకలో జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్ లో గెలిచి ఊపుమీదున్న భారత్.. ఈ పర్యటనలోనూ సత్తా చాటాలని తహతహలాడాలని భావిస్తోంది. సౌతాఫ్రికా, లంక పాల్గొన్న ఈ సిరీస్ లో ఫైనల్లో ఆసియా చాంపియన్ లంకను చిత్తు చేసి విజేతగా నిలిచింది. చాలా రోజుల తర్వాత విధ్వంసక ఓపెనర్ షెఫాలీ వర్మ, ఆల్ రౌండర్ స్నేహ రాణాకు పొట్టి ఫార్మాట్ లో చోటు దక్కింది. ఇక పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్లు క్రాంతి గౌడ్, సయోలీ సత్ఘరే, స్పిన్నర్లు శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయలకు తొలిసారిగా టీ20 జట్టులో చోటు దక్కింది. నాలుగు వారాలపాటు జరిగే ఈ టూర్ ను జూన్ 28న నాటింగ్ హామ్ లో జరిగే తొలి టీ20తో భారత్ ఆరంభిస్తుంది. ఆ తర్వాత వరుసగా జూలై 1 న బ్రిస్టల్ లో రెండో టీ20, నాలుగున ఓవల్ లో మూడో టీ20, 9న మాంచెస్టర్ లో నాలుగో టీ20, 12న బర్మింగ్ హాంలో ఐదో టీ20ని ఆడుతుంది. ఆ తర్వాత 16 జూలై నుంచి మొదలయ్యే వన్డే సిరీస్ లో తొలి మ్యాచ్ ను సౌతాంప్టన్ వేదికగా ఆడుతుంది. ఆ తర్వాత అదేనెల 19న క్రికెట్ మక్కా లార్డ్స్ లో రెండో వన్డే, 22న ఆఖరిదైన మూడో వన్డేను చెస్టర్ లీ స్ట్రీట్ లో ఆడుతుంది. ఈ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ గా హర్మన్ ప్రీత్ కౌర్ వ్యవహరిస్తుండగా, ఆమెకు డిప్యూటీగా స్మృతి



మంధాన బాధ్యతలు మోయనుంది. ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ కు భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ రాణా, నల్లపురెడ్డి శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమంజోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే.ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ కు భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ రాణా, శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్. సయాలీ సత్ఘరే.

# కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్‌కు సైతం వర్షం అడ్డంకి

**సంక్లిష్టం కానున్న కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలు**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లోని 58వ మ్యాచ్ శనివారం, మే 17న రాత్రి 7:30 గంటలకు జరగనుంది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఆర్సీబీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉండగా.. మరో విజయంతో ప్లేఆఫ్ స్థానాన్ని దక్కించుకోవాలని ఆర్సీబీ భావిస్తోంది. అదే సమయంలో ఆరవ స్థానంలో ఉన్న కేకేఆర్ ఇంకా ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే తరువత మ్యాచ్ లో తప్పనిసరిగా విజయం సాధించాలి. కానీ ప్రతికూల వాతావరణం కేకేఆర్ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. గురువారం బెంగళూరు నగరంలో భారీ వర్షం కురిసింది. తాజా వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం, శనివారం సైతం వర్షం కురిసే అవకాశం ఉంది. ఇదివరకే వర్షం కారణంగా కేకేఆర్ ఆడాల్సిన ఓ మ్యాచ్ రద్దు అయింది. వర్షం కారణంగా శనివారం జరగాల్సిన కేకేఆర్ %జం% ఆర్సీబీ మ్యాచ్ కనుక రద్దు అయితే, రెండు జట్లకు ఒక్కో పాయింట్ లభిస్తుంది. ఆర్సీబీ ఆ ఒక్క పాయింట్‌తో ప్లేఆఫ్ అర్హత సాధించనుంది. మరోవైపు వర్షం కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలను తుడిచిపెట్టినట్లే. కోల్‌కతా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 14 లీగ్ దశ మ్యాచ్‌లలో 12 మ్యాచ్‌లు ఆడి, 5 గెలిచింది, 6 ఓడింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. వారికి ఖాతాలో ప్రస్తుతం 13 పాయింట్లు ఉన్నాయి. 2 లీగ్ దశ మ్యాచ్‌లు (మే 17న ఆ, మే 25న ఎస్ఆర్‌హెచ్‌తో) మిగిలి ఉన్నాయి.

రేపు కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయితే మ్యాచ్ నుంచి లభించే ఒక్క పాయింట్ వారిని 14కి తీసుకువెళుతుంది. అది టాప్ ఫోర్ ఫినిష్‌కు సరిపోదు. కనుక కేకేఆర్ ప్లేఆఫ్ ఆశలు సజీవంగా నిలవాలంటే కనీసం 16 పాయింట్లకు దాటాలి. అప్పుడు కనీసం చివరి వరకు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడి కేకేఆర్ ప్లే ఆఫ్ ఆశలు ఉంటాయి. 16 పాయింట్లు పొందడానికి లీగ్ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంటుంది. ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్‌లపై విజయం సాధిస్తేనే కోల్‌కతాకు ప్లే ఆఫ్ ఆశలు ఇంకా మిగిలి ఉంటాయి. ఒగా, ఐపీఎల్ లీగ్ దశలో కనీసం 16 పాయింట్లు సాధించిన జట్లకు ప్లేఆఫ్స్‌లో స్థానం దక్కుతోంది. అయితే 16 పాయింట్లు దక్కినా సరైన రన్ రేట్ లేకపోతే ఆ జట్టు ఇంటి దారి పట్టనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ శనివారం రాత్రి రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఓడించగలిగితే, వారు కీలకమైన 2 పాయింట్లను సాధిస్తారు. పాయింట్స్ టేబుల్‌లో 15 పాయింట్లకు చేరతారు. అయితే, ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి కేకేఆర్ కచ్చితంగా మిగిలిన 2 మ్యాచ్ లలో ఆర్సీబీ, సన్‌రైజర్స్ లపై విజయం సాధించక తప్పదు. అప్పుడు డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ లీగ్ దశను 17 పాయింట్లతో ముగించి ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా నిలుపుకుంటుంది.భారత్ మరియు పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 ఒక వారం పాటు నిలిపివేయబడింది. ఈ టోర్నమెంట్ ఇప్పుడు మే 17 నుండి ఆర్సీబీ %జం% కేకేఆర్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది.

# ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి మయాంక్ యాదవ్ ఔట్

లక్నో సూపర్ జెయింట్స్ స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. వెన్ను నొప్పి తిరగబెట్టడంతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి ఔటయ్యాడు. నిజానికి గతేడాదిగా గాయాలతో సతమతమవుతున్న మయాంక్.. ఈ ఏడాది ఐపీఎల్లోనే పునరాగమనం చేశాడు. గతేడాది ఐపీఎల్లో 150ం వేగంతో టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిన మయాంక్.. ఆ సీజన్ లో అదరగొట్టాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం 9 టీ20లే ఆడటం గమనార్హం. ఎక్కువగా వెన్ను నొప్పితో తను రిహాబిలిటేషన్ కే పరిమితం అవుతున్నాడు. గతేడాది ఐపీఎల్ తర్వాత బంగ్లాదేశ్ తో సిరీస్ కోసం జాతీయ జట్టులోకి వచ్చాడు. అయితే ఆ తర్వాత వెన్నునొప్పి తిరగబెట్టడంతో మళ్లీ పునరావాసానికే పరిమితం అయ్యాడు. ఇక తాజా ఐపీఎల్లో లక్నో తరపున రెండు మ్యాచ్ లు ఆడిన మయాంక్.. వంద పరుగులిచ్చి, కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. గాయం కారణంగా మయాంక్ వేగం పడిపోయింది. కనీసం 15 కిమీ తక్కువ స్పీడ్ తో తను బౌలింగ్ చేస్తున్నాడు. అలాగే బౌలింగ్ యాక్షన్ లోనూ మార్పు వచ్చినట్లుగా కనిపిస్తోంది. కేవలం 22 ఏళ్ల వయసులో దూసుకొచ్చిన ఈ యువకెరటం గాయాల కారణంగా వెనుకంజ వేయడంతో విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. బీసీసీఐ భవిష్యత్తు ప్రణాళికల్లో ఉన్న మయాంక్.. తాజా గాయాలతో తను సత్తా చాటాలేక పోతున్నాడు. గతేడాదిగా వేళ్ల మీద లెక్కపెట్టగలిగే మ్యాచ్ లనే తను ఆడాడు. సుదీర్ఘకాలం పునరావాసంలో ఉండటంతోపాటు చికిత్స తర్వాత గాయాలు మళ్లీ తిరగబెట్టడం బీసీసీఐని కలవరపరుస్తోంది. సుదీర్ఘమైన పునరావాసం తీసుకున్న తర్వాత కూడా గాయాలు మళ్లీ తిరగబెట్టడంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. బెంగళూరులో గతంలో ఎన్సీఏ పేరుతో పరిచితమైన ఈ సంస్థ పేరును ఎస్ఓఈ గా మార్చారు. ఇక పునరావాసం, చికిత్స తర్వాత కూడా మయాంక్ తోపాటు మరో స్పీడ్ స్టర్ ఉమ్రాన్ మాలిక్ కూడా గాయాలతో ఆటకు దూరం కావడం, అక్కడి నిపుణుల పనితీరును ప్రశ్నించేలా చేస్తోంది. ఇక మయాంక్ విషయానికొస్తే తను పూర్తిగా కోలుకోకముందే ఒత్తిడికి తలొగ్గి ఫిట్ నెస్ సర్టిఫికేట్ ఇచ్చారా..? అనే డౌటనుమానం వ్యక్తం అవుతుంది. ఏదేమైనా తన స్పీడ్ తో క్రికెట్ ప్రేమికులను పులకరించేలా చేసిన మయాంక్.. ఇలా గాయాలతో ఆటకు దూరం కావడం సగటు అభిమానులను కలవరపరుస్తోంది. ఏదేమైనా ఈ సీజన్ లోనైనా సత్తా చాటాలని భావించిన లక్నో యాజమాన్యానికి.. గాయం తిరగబెట్టడంతో మయాంక్ దూరం కావడం షాక్ గా మారింది. అతని స్థానంలో న్యూజిలాండ్ కు చెందిన విలియం ఓ రౌర్క్ ను రీప్లేస్మెంట్ గా తీసుకుంది. తను సత్తా ఛాటాలని లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది.




## సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఎలెవన్ మూవీ




నవీన్ చంద్ర హీరోగా నటించిన 'ఎలెవన్' చిత్రం విడుదలకు ముందే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. విడుదలైన ప్రచార చిత్రాలు కూడా ఆసక్తికరంగా ఉండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. తాజాగా, చిత్ర యూనిట్ నిన్న మీడియా కోసం ప్రత్యేకంగా షోను ఏర్పాటు- చేసింది. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాగా ఇది తెరకెక్కింది. విశాఖపట్నంలో వరుస హత్యలు సంచలనం సృష్టిస్తాయి. బాధితులను గుర్తించలేని స్థితిలో పోలీసులు తలలు పట్టుకుంటారు. ఈ కేసును డీల్ చేస్తున్న పోలీస్ ఆఫీసర్ శశాంక్‌కు ప్రమాదం జరగడంతో, ఏసీపీ అరవింద్ (నవీన్ చంద్ర) రంగంలోకి దిగుతాడు. అరవింద్ రంగంలోకి దిగిన కూడా హత్యలు ఆగవు. హంతకుడితో పాటు హత్యకు గురైన వారి ఆనవాళ్లు కూడా దొరకవు. సవాలుగా మారిన ఈ కేసులో చివరకు ఓ చిన్న ఆధారం లభిస్తుంది. అయితే ఈ క్లూతో నేరస్థుడిని అరవింద్ ఎలా పట్టుకున్నాడు. నేరస్థుడికి ఎవరు సహాయం చేశారు? అసలు ఆ సైకో ఎందుకు హత్యలు చేస్తున్నాడన్నదే అసలు కథ. సినిమా ప్రారంభంలో ఇది ఒక సాధారణమైన ఇన్వెస్టిగేటివ్ డ్రామా అనిపించినా, ఇంటర్వెల్ తర్వాత కథ ఊహించని మలుపు తిరుగుతుంది. ఫస్ట్ హాఫ్‌లో మనం ఊహించిన విధంగానే కథ సాగుతుంది. అయితే, సెకండ్ హాఫ్‌లో దర్శకుడు ఊహకు అందని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాడు. ఇది కొత్త కథ కానప్పటికీ, తెలివైన కథనంతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం అభినందనీయం. రివెంజ్ స్టోరీలు చాలా చూసినప్పటికీ, ఇందులో చూపించిన అంశం లాజికల్‌గా ఉండటం విశేషం. ఒక పోలీస్ ఆఫీసర్ ఆరు హత్యల మిస్టరీని ఛేదించే క్రమంలో ఎదుర్కొన్న సవాళ్లు, అనూహ్యమైన ట్విస్ట్‌లు ప్రేక్షకులను అలరిస్తాయి. అయితే, సినిమాలో మరికొంత మంది తెలిసిన నటీనటులు ఉంటే సినిమా మరింత మెరుగ్గా ఉండేదని చెప్పవచ్చు.

నవీన్ చంద్ర పోలీస్ ఆఫీసర్ పాత్రలో అద్భుతంగా నటించాడు. ముఖ్యంగా కొన్ని ఎక్స్‌ప్రెషన్స్‌తో అతను ప్రేక్షకులను బాగా ఆకట్టు-కుంటాడు. హీరోయిన్ పాత్ర పరిమితంగా ఉన్నప్పటికీ, ఆ పాత్ర పోషించిన నటి తన పరిధి మేరకు బాగానే నటించింది. శశాంక్, కిరీటి వంటి ఇతర నటీ-నటు-లు కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు. సినిమాటోగ్రఫీ సినిమాకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా యొక్క మూడ్‌ను మరింత ఎలివేట్ చేసింది. పాటలు అంతగా గుర్తుండిపోయేలా లేనప్పటికీ, నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది. సినిమా నిడివి కూడా చాలా క్రిస్ప్‌గా ఉండటం సినిమాకు ప్లస్ పాయింట్. అయితే, కొన్ని ఎమోషనల్ సీన్స్‌ను మరింత బాగా తీర్చిదిద్ది ఉంటే సినిమా మరింత కనెక్ట్ అయ్యేది. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయి.

## ఐపీఎల్‌కు మిచెల్ స్టార్క్ దూరం..



ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. విదేశీ క్రికెటర్లు ఐపీఎల్‌ను వీడి వెళ్లిన విషయం తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను అర్ధాంతరంగా ఆపివేయడంతో.. కొందరు విదేశీ ఆటగాళ్లు తమ దేశానికి వెళ్లిపోయారు. అయితే శనివారం నుంచి మళ్లీ మ్యాచ్‌లు పునర్ ప్రారంభంకానున్న నేపథ్యంలో. . కొందరు ఆటగాళ్లు తిరిగి వచ్చేందుకు వెనుకాడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న స్పీడ్ బౌలర్ మిచెల్ స్టార్క్.. మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు రావడం లేదని స్పష్టం చేశారు. జట్టుతో మళ్లీ కలవడం లేదని ఫ్రాంచైజీలకు స్టార్క్ చెప్పినట్లు సమాచారం ఉన్నది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో మిచెల్ స్టార్క్ ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు తరపున అతను 11 మ్యాచుల్లో 14 వికెట్లను తీశాడు. అయితే ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లాలన్న సంకల్పంతో ఉన్న నేపథ్యంలో స్టార్క్ లేకుండా మిగితా టోర్నీ ఆడడం ఆ జట్టుకు కష్టమే కానున్నది. డీసీ జట్టుకు మళ్లీ ఫా డూప్లిసెస్ జత కలుస్తాడో లేదో ఇంకా స్పష్టంగా తెలియదు. కేవలం లీగ్ దశలో ఆడేందుకు మాత్రమే మళ్లీ జట్టుతో కలవనున్నట్లు ట్రిస్టన్ స్టబ్స్ తెలిపాడు. ఆ తర్వాత వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్లనున్నట్లు అతను పేర్కొన్నాడు. జేక్ ఫ్రేజర్ మెగుర్క్ స్థానంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను డీసీ తీసుకున్ని. జేక్ ఫ్రేజర్ మళ్లీ ఇండియాకు రావడం లేదు. ముస్తఫిజుర్ రెహ్మాన్ కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ రావాల్సి ఉంది. ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ .. ఆర్సీబీ జట్టుతో జత కలిసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా వెళ్లిన అతను మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు ఇండియా వస్తున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత కోల్పోయినా.. ఆ జట్టు ఆటగాళ్లు పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు వస్తున్నారు. మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఆ క్రికెటర్లు నేరుగా లండన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్తారు.

# అమెజాన్ ప్రైమ్‌లో అర్జున్ సన్నాఫ్ వైజయంతి




నటులు కల్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదలైంది. తల్లి కొడుకుల అనుబంధం, యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన లభించింది. అయితే ఈ సినిమా ఇటీవల రెంటల్ విధానంలో ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చిన విషయం తెలిసిందే. రెంటల్ రావడంతో సినిమా చూద్దం అనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైంది. అయితే తాజాగా ఈ సినిమాను రెంటల్ నుంచి తొలగించి ఫ్రీగా అందుబాటులోకి తీసుకోచ్చారు. ప్రైమ్ చందదారులు ఈ సినిమాను ఉచితంగా చూడవచ్చు.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వైజయంతి (విజయశాంతి) అనే నిజాయితీగల ఐపీఎస్ అధికారి చుట్టూ తిరుగుతుంది. ఆమెకు అర్జున్ (కళ్యాణ్ రామ్) అనే ఒకే ఒక్క కొడుకు ఉంటాడు. అర్జున్‌ను ఎలాగైనా ఐపీఎస్ అధికారిగా చూడాలనేది వైజయంతి కల. దాని కోసం ఆమె అతన్ని ఐపీఎస్ చదివించి శిక్షణ కోసం ఢిల్లీకి పంపుతుంది. ఏడాది శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి రావాల్సిన అర్జున్, వెళ్లిన ఐదో రోజే తిరిగి వస్తాడు. అందుకు కారణం అతని తండ్రి మరణం. నావికాదళ అధికారి అయిన అతని తండ్రి సముద్రంలో జరిగిన ప్రమాదంలో మరణించాడని పోలీసులు చెబుతారు. అయితే నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు, అది ఒక హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్, తన తండ్రిని చంపిన వారిపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ వైజయంతి అతన్ని వారించి, చట్ట ప్రకారం దోషులకు శిక్ష పడేలా చూస్తానని చెబుతుంది. అంతేకాకుండా, అర్జున్‌ను ఐపీఎస్ పూర్తి చేయమని చెప్పి మళ్లీ శిక్షణకు పంపిస్తుంది. ఒక సంవత్సరం తర్వాత అర్జున్ శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వస్తాడు. అదే రోజు అతని తండ్రి కేసు యొక్క తీర్పు వెలువడుతుంది. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుండి బయటకు వస్తూనే వైజయంతిని అవమానకరంగా మాట్లాడుతారు. అన్యాయం ముందు చట్టం మరియు న్యాయం ఓడిపోవడం అర్జున్ కళ్లారా చూస్తాడు.

తన కళ్ల ముందే తల్లిని అవమానిస్తుంటే అతను తట్టు-కోలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే ఒక హంతకుడిని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలోని 41 మందిని నరికి చంపుతాడు. ఐపీఎస్ కావాల్సిన కొడుకు తన కళ్ల ముందే హంతకుడిగా మారడం చూసిన వైజయంతి దిగ్భ్రాంతికి గురవుతుంది. గూండాగా మారిన కొడుకుతోనే యుద్ధానికి సిద్ధమవుతుంది. మరి విధి వేరు చేసిన ఈ తల్లి కొడుకులు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూండాగా మారి ఏమి సాధించాడన్నది మిగతా కథ.




# హరిహరవీరమల్లు..జూన్ 12న విడుదల







పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న భారీ చిత్రం హరి హర వీరమల్లు. ఈ సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఎట్టకేలకు శుభవార్త అందింది. అన్ని అడ్డంకులను దాటుకొని జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలవు తుంది. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన మొత్తం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ చిత్రం పాన్ఇండియా స్థాయిలో విడుదల అవుతుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పెద్దెత్తున విడుదల కానుంది. అమెజాన్ ప్రైమ్ దీని డిజిటల్ రైట్స్‌ను భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ హరి హర వీరమల్లు సినిమా గత కొన్నేళ్లుగా ఆలస్యమవుతూ వచ్చింది. హీరో పవన్ కళ్యాణ్ రాజకీయాల కారణంగా ఈ సినిమా షూటింగ్ నిరవధికంగా ఆగిపోవడంతో ఆలశ్యం అయ్యింది. కానీ ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ లో పాల్గొని పూర్తి చేశారు. మే 6, 2025న సినిమా చిత్రీకరణ ముగిసినట్లు- నిర్మాతలు ప్రకటించారు. గతంలో ఈ సినిమా మార్చి 28, మే 9 తేదీల లో విడుదల అవుతుందని పలు వార్తలు వచ్చి నా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది.



## విరాట్ ఇంకో రెండేళ్లు ఆడతాడనుకున్నా

- **వన్డేల్లో ఆడాలని అనుకుంటున్నాడు**
- **అలాగే ఇంకా ఫ్రాంచైజీ క్రికెట్?లోనూ ఆడతాడు**
- **విరాట్ రిటైర్మెంట్?పై రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు**

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడం తనను షాక్?కు గురిచేసిందని మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. మరో 2- 3ఏళ్లు టెస్టు క్రికెట్?లో కొనసాగే ఫిట్?నెస్? అతడికి ఉందని శాస్త్రి అభిప్రాయపడ్డాడు. అయితే అతడు రిటైర్మెంట్? ప్రకటించే వారం ముందే విరాట్?తో మాట్లాడినట్లు రవిశాస్త్రి చెప్పాడు. వాళ్లిద్దరి మధ్య జరిగిన చర్చ గురించి రవిశాస్త్రి తాజాగా షేర్ చేసుకున్నారు. 'విరాట్?తో రిటైర్మెంట్? ప్రకటించే వారం ముందే అతడితో మాట్లాడాను. రెండు, మూడు ప్రశ్నలు అడిగాను. విరాట్ తన నిర్ణయం పట్ల చాలా క్లారిటీగా ఉన్నాడు. జట్టు కోసం తాను చేయాల్సింది అంతా చేశానని చెప్పాడు. తనలో ఎలాంటి విచారం, కన్?ఫ్యూజన్? లేదు. క్లారిటీగా ఉన్నాడు. తన సమాధానం విన్నాక రిటైర్మెంట్ ఇచ్చేందుంకు 'ఇదే కరెక్ట్? టైమ్' అని నాకు కూడా అనిపించింది. ఇక వన్డేల్లో ఆడాలని అనుకుంటున్నాడు. అలాగే ఇంకా ఫ్రాంచైజీ క్రికెట్?లోనూ ఆడతాడు' అని విరాట్?తో జరిగిన సంభాషణ గురించి శాస్త్రి పేర్కొన్నాడు.'విరాట్ ఇంకో రెండేళ్లు ఆడతాడనుకున్నా. కానీ, సడెన్?గా రిటైర్మెంట్ అనౌన్స్ చేసి షాకిచ్చాడు. అయితే అతడు మానసికంగా అలసిపోయాడు. జట్టులో అందరికంటే శారీరకంగా ఫిట్?గా ఉన్నా, మానసికంగా అలసిపోయాడు. సాధారణంగా ఓ ప్లేయర్ మ్యాచ్?లో తన పని పూర్తి చేసి ప్రశాంతంగా ఉంటాడు. కానీ, విరాట్ అలా కాదు. బరిలోకి దిగితే అన్ని క్యాచ్?లు పట్టాలి, పూర్తి స్థాయిలో బ్యాటింగ్ చేయాలి, అన్ని వికెట్లు తనే తీసుకోవాలి అన్నట్లు చురుగ్గా ఉంటాడు. ఆట తీవ్రత ఆ స్థాయిలో ఉంటే రెస్ట్ అనేకి కచ్చితంగా అవసరం. లేకపోతే మానసికంగా అలసిపోక తప్పదు' అని రవిశాస్త్రి అన్నాడు. కాగా, విరాట్ తన 14 ఏళ్ల టెస్టు కెరీర్?కు ఇటీవల వీడ్కోలు పలికాడు. 2011లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన విరాట్ గతేడాది ఆసీస్?పై చివరి మ్యాచ్ ఆడాడు. 123 టెస్టుల్లో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఇప్పటికే టీ20 లకూ రిటైర్మెంట్ ఇచ్చేసిన కోహ్లీఇకపై కేవలం వన్డేల్లోనే కొనసాగనున్నాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609